
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక :48 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, బుధవారం ఆగస్టు 13, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



## తెలంగాణకు భారీ వర్ష సూచనతో
# అప్రమత్తం



**హైదరాబాద్,ఆగస్టు 12(తెలుగు వెలుగు):**తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మిగతా2లో...

## బీహార్ ఓటర్ల జాబితా
# సవరణ

**విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు**
**వివరాలతో సిద్ధంగా ఉండాలని ఆదేశం**
**ఆధార్‌ను పౌరసత్వంగా గుర్తించలేమన్న ధర్మాసనం**



**న్యూఢిల్లీ,ఆగస్టు 12(తెలుగు వెలుగు):** బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమం లోనే సరైన వివరాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన మిగతా2లో...

## మూడు రాష్ట్రాల్లో సెమీ కండక్టర్
# ప్రాజక్టుల ఏర్పాటు

**ఎపి,ఒడిషా, పంజాబ్‌లో ఏర్పాటుకు కేబినేట్ ఆమోదం**
**రూ.4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు చేసేందుకు నిర్ణయం**



**న్యూఢిల్లీ,ఆగస్టు 12(తెలుగు వెలుగు):**ఎపిలో సెమీ కండక్టర్ ప్రాజెక్టు ఏర్పాటుకు కేంద్రం ముందుకు వచ్చింది.దేశంలో నాలుగు కొత్త సెమీ కండక్టర్ ప్రాజెక్టులు ఏర్పాటు- చేయాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఏపీ సహా ఒడిశా, పంజాబ్‌లో సెమీ కండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపింది. మొత్తంగా రూ. 4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు- చేయనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. అలాగే, పట్టణ రవాణాను మరింత బలోపేతం చేసేలా లక్నో మెట్రో ఫేజ్ 1బి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. దీన్ని రూ. 5,801 కోట్లతో చేపట్టనున్నట్లు పేర్కొంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో 700 మెగా వాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మిగతా2లో...



## ఎన్నికల సంఘం తనపని తాను సరిగా చేయడం లేదు : రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ,ఆగస్టు 12(తెలుగు వెలుగు):**కేంద్ర ఎన్నికల సంఘం తనపని తాను సక్రమంగా చేయడం లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం తీరు భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ఉందని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు.ఒక మనిషి, ఒక ఓటు అనేది రాజ్యాంగానికి భూమిక అని రాహుల్‌గాంధీ అన్నారు. ఒకరికి ఒక ఓటు మిగతా2లో...

## నిరాధార ఆరోపణలతో
# ప్రతిష్టకు భంగం

**బండి సంజయ్‌కు కెటిఆర్ లీగల్ నోటీస్ జారీ**



**హైదరాబాద్,ఆగస్టు 12(తెలుగు వెలుగు):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు మంగళవారం లీగల్ నోటీసులు పంపించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని, నిరాధారమైనవని, అవి తన ప్రతిష్టను దిగజార్చే ఉద్దేశంతో చేసినవని కేటీఆర్ లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన బండి సంజయ్ నిర్వహించిన పత్రికా సమావేశంలో చేసిన ఆరోపణలపై కేటీఆర్ ఈ నోటీసులను పంపించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, దురుద్దేశ పూరితమైనవని కేటీఆర్ తరపు న్యాయవాదులు నోటీసులో తెలిపారు. బండి సంజయ్ తన హోదాను దుర్వినియోగం చేస్తూ, ప్రజల్లో తన ప్రతిష్టను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేవలం రాజకీయంగా వార్తల్లో నిలిచేందుకు అడ్డగోలుగా ప్రాపగండ చేస్తున్న బండి సంజయ్ మిగతా2లో...



## పులివెందులలో ముగిసిన పోలింగ్

**ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా పోలీసుల చర్యలు**

**పులివెందుల,ఆగస్టు 12(తెలుగు వెలుగు):** వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు క్యూలైన్లలో ఉన్నవారిని ఓటు- హక్కు మిగతా2లో...

## ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్
# కేసుల పరిష్కారం


**ఎనిమీ ప్రాపర్టీ ఆస్తులు గుర్తించి తగు చర్యలు**
**ఉన్నతాధికారులతో సమీక్షించిన కేంద్రమంత్రి బండి సంజయ్**



**న్యూఢిల్లీ,ఆగస్టు 12(తెలుగు వెలుగు):** నెలాఖరు లోపు స్వాతంత్ర్య సమరయోధుల పింఛను కేసులను పరిష్కరిం చాలని అధికారులను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదేశించారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన.. దీనిపై తక్షణమే సర్వే చేయాలని ఆదేశించారు. దేశవ్యాప్తంగా మిగతా2లో...

## గోషామహల్ స్టేడియంలో
# ఉస్మానియా ఆస్పత్రి

**● ఆపాలంటూ హైకోర్టులో పిటిషన్ ● ప్రభుత్వానికి కోర్టు నోటీసులు**




**హైదరాబాద్,ఆగస్టు 12(తెలుగు వెలుగు):** గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం సరికాదంటూ ఓ వ్యక్తి హైకోర్టును ఆశ్రయిం చారు. దీంతో హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. గోషామహల్ స్టేడియంలో కొత్త భవనం నిర్మించి ఉస్మానియా ఆస్పత్రిని అక్కడికి తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ మిగతా2లో...




## బంగాళాఖాతంలో
# ఉపరితల ఆవర్తనం

**- తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన**

## శ్రీశైలం ప్రాజెక్టు నాలుగు
# గేట్లు ఎత్తివేత



**నాగర్‌కర్నూల్,ఆగస్టు 12(తెలుగు వెలుగు):** శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ వరద కొనసాగుతుంది. దీంతో సోమవారం నాలుగు గేట్లు పది అడుగుల మేర ఎత్తి నాగార్జున సాగర్ వైపుకు ఒక లక్ష 8 వేల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి అనంతరం 65 వేల క్యూసెక్కుల నీటిని మిగతా2లో...

## ఎసిబికి చిక్కిన మహిళా ఉద్యోగి

**లంచం తీసుకుంటుండగా పట్టివేత**



**వికారాబాద్, 12(తెలుగు వెలుగు):** తెలంగాణ వ్యాప్తంగా అవినీతి అధికారుల గుండెల్లో ఏసీబీ గుబులు పుట్టిస్తోంది. లంచం తీసుకుంటున్న ప్రభుత్వ అధికారుల భరతం పడుతోంది. ఫిర్యాదులు వచ్చిన వెంటనే రంగంలోకి దిగి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంటోంది. అయినా ప్రభుత్వ అధికారుల తీరు మారడం లేదు. లంచాల కోసం టేబుల్ కింద చేయిపెడుతున్నారు. తాజాగా మిగతా2లో...

## ఎన్నికల సంఘం తనపని తాను సరిగా చేయడం లేదు : రాహుల్‌గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

అనే అంశాన్ని ఈసీ తుంగలో తొక్కిందని విమర్శించారు. ఈసీ తీరుతో రాజ్యాంగానికి విఘాతమని, తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని చెప్పారు. ఒకరికి ఒక ఓటే ఉండేలా చూసే బాధ్యత ఎన్నికల సంఘానిదని, కానీ ఎన్నికల సంఘం తన బాధ్యతను సక్రమంగా నెరవేర్చడం లేదని ఆరోపించారు. దుష్టశక్తుల బారినుంచి తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని, ఇక ముందు కూడా రాజ్యాంగాన్ని కాపాడుతూనే ఉంటామని రాహుల్‌గాంధీ చెప్పారు. ఎన్నికల సంఘం అవకతవకలకు పాల్పడుతున్న తీరుపై గతంలో తమ దగ్గర రుజువులు లేవని, ఇప్పుడు రుజువులు ఉన్నాయని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో వెనకడుగు వేసే సమస్యే లేదని వ్యాఖ్యానించారు.

## పులివెందులలో ముగిసిన పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించుకునేందుకు అధికారులు అనుమతించారు. రెండు చోట్లా 11 మంది చొప్పున అభ్యర్థులు బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో ప్రధాన పోరు తెదేపా, వైకాపా మధ్యే జరిగింది. పులివెందులలో తెదేపా అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి, వైకాపా అభ్యర్థి హేమంత్‌రెడ్డి.. ఒంటిమిట్టలో ముద్దు కృష్ణారెడ్డి (తెదేపా), ఇరగం రెడ్డి (వైకాపా) తలపడ్డారు. పులివెందులలో 15, ఒంటిమిట్టలో 30 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ నిర్వహించారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. ఇదిలావుంటే పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయని తెదేపా ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అన్నారు. జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పులివెందులలో అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు వేశారని చెప్పారు. వైకాపా పాలనలో స్వేచ్ఛగా ఎన్నికలు జరిగిన దాఖలాలు లేవన్నారు. పులివెందుల,ఒంటిమిట్టలో11 నామినేషన్లువచ్చాయని, వైకాపాకి 11 లక్కీ నంబర్ అని వ్యాఖ్యానించారు.

## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

### • తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

**విశాఖపట్టణం,ఆగస్టు 12(తెలుగు వెలుగు):**మధ్య బంగాళాఖాంతంలో ఉపరితల ఆవర్తనం ఆవరించింది. బుధవారం నాటికి ఇది అల్ప పీడనంగా బలపడే అవకాశం ఉంది. ఆరు రోజులపాటు- ఏపీకి విస్తారంగా వానలు కురిసే అవకాశం ఉంది.. నేడు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.. రేపు కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి.. ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు,బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లా రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలతో పాటు తీరం వెంబడి 40-50 కిమీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయి.. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ వెల్లడించింది.మరోవైపు అల్పపీడన ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో గత 5-6 రోజులుగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీగా వానలతో దాదాపుగా అన్ని జిల్లాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. భారీ వరదలకు చెరువులు, జలాశయాలు నిండిపోయాయి. మరోవైపు రహదారులపై వరద చేరడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. భారీ వర్షాలకు హైదరాబాద్ నగర వ్యాప్తంగా జనజీవనం స్తంభించిపోయింది. ప్రయాణికులు గంటల పాటు- ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నారు. హైదరాబాద్‌లో భారీ వర్షం పడనుందని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ నగర వ్యాప్తంగా భారీ వర్ష సూచన నేపథ్యంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తం అయ్యారు. నగర వాసులకు ఓ సూచన చేశారు. అత్యవసరం అయితేనే బయటకు రావాలని సూచించారు. మధ్యాహ్నం 3 గంటల్లోగా ఇళ్లకు చేరుకునేలా ఎలాన్ చూసుకోవాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ రద్దీని నివారించడానికి సాయంత్రం షిఫ్ట్ ఉన్నవారు ఇంటి నుంచే పని చేసేలా ఎలాన్ చేసుకోవాలని ఓ ప్రకటన రిలీజ్ చేశారు.

## ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్ కేసుల పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

12,800 ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయని కేంద్ర మంత్రికి అధికారులు తెలిపారు. 600కుపైగా ప్రాపర్టీస్ వేలందశలో ఉన్నాయని వివరించారు. వేలం వేసిన ఆస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ. 107 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. పెండింగ్ ఫైళ్లను వేగంగా క్లియర్ చేసిన అధికారులను కేంద్రమంత్రి అభినందించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కార్యాలయంలో పునరావాస విభాగంసీనియర్ అధికారులు, ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్ష అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ కేసులను ఈ నెలాఖరులోపు పరిష్కరిం చాలని బండి సంజయ్ అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా 12,800 ఎనిమీ ఆస్తులున్నా యని అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వివరించారు. 600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయని తెలిపారు. ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించి, ఎనిమీ ఆస్తులపై తక్షణమే సర్వే చేయించాలని ఆయన అధికారులకు సూచించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఎనిమీ ప్రాపర్టీస్ సమస్యలను పరిష్కరించేందుకు సర్వేను వేగవంతం చేయాలని ఆయన చెప్పుకొచ్చారు.

## శ్రీశైలం ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి)

వదులుతుండగా మొత్తం 1 లక్ష 78 వేల క్యూసెక్కులు నాగార్జున సాగర్‌కు వదులుతున్నారు. ఎగువ జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 99 వేల క్యూసెక్కులు, సుంకేసుల ద్వారా 52 వేల క్యూసెక్కులు, హంద్రీ నది ద్వారా 5 వేల 640 క్యూసెక్కుల చొప్పున శ్రీశైలం జలాశయానికి వరద వచ్చి చేరుతుంది. జూరాల ప్రాజెక్టుకు ఎగువ నారాయణ పూర్ నుంచి 1 లక్ష 5 వేల క్యూసెక్కులు చేరుతుండగా జూరాల పది గేట్లను ఎత్తి శ్రీశైలం వైపుకు 68 వేల క్యూసెక్కులను వదులుతున్నారు. విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 36 వేల క్యూసెక్కులు వదులుతున్నారు. తుంగభద్ర నుంచి సుంకేసుల బ్యారేజికి 60 వేల క్యూసెక్కుల వరద వస్తుండడంతో 13 గేట్లను ఒక మీటర్ చొప్పున ఎత్తి శ్రీశైలం వైపుకు వదులుతున్నారు. వరద మరో వారం రోజుల పాటు ఇదే మోతాదులో వచ్చే అవకాశాలు ఉన్నట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు.

## నిరాధార ఆరోపణలతో ప్రతిష్టకు భంగం

(మొదటి పేజీ తరువాయి)

పదేపదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. బండి సంజయ్ ఆరోపణలతో తన ప్రతిష్టకు భంగం కలిగిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు-తో పాటు- ఆ తర్వాత మంత్రిగా తాను అనేక రంగాల్లో అద్భుతమైన సేవలు అందించానని చెప్పుకొచ్చారు. అయితే బండి సంజయ్ పదేపదే చేస్తున్న వ్యాఖ్యలతో తన క్లయింట్ కేటీఆర్ పరువుకి భంగం కలుగుతుందని నోటీసులో న్యాయవాదులు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో బండి సంజయ్ చేసిన ఏ వ్యాఖ్యలకు కూడా ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని, ఒక పార్లమెంటు- సభ్యుడుగా, కేంద్ర మంత్రిగా బాధ్యత కలిగిన పదవుల్లో ఉండి మరొక శాసనసభ్యుడుపైన అసత్య పూరిత అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని లీగల్ నోటీ-సులో కేటీ-ఆర్ న్యాయవాదులు ప్రస్తావించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని, ఇవి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చేశారని నోటీ-సులో వెల్లడించారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ కేటీఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. కేటీఆర్ అతని కుటుంబ సభ్యులపై భవిష్యత్తులో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని నోటీ-సులో కోరారు. నోటీసులు అందిన ఏడు రోజుల్లోగా ఈ డిమాండ్లను పాటించని పక్షంలో, చట్టపరంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బీహార్ ఓటర్ల జాబితా సవరణ

(మొదటి పేజీ తరువాయి)

ధర్మాసనం సూచించింది. విచారణ క్రమంలో ఆర్జేడీ నేత మనోజ్ ఝా తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఓ నియోజకవర్గంలో 12 మంది చనిపోయారని ఈసీ పేర్కొందని, కానీ వారు సజీవంగా ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. మరో సందర్భంలో.. బతికే ఉన్న వ్యక్తులను చనిపోయినట్లు ప్రకటించారని ఆరోపించారు. అయితే.. ఇటువంటి ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్లు, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్లు- ప్రకటించడం వంటి తప్పిదాలను సరిదిద్దవచ్చని.. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే.. వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి 'సుప్రీం' ధర్మాసనం సూచించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభానికి ముందు ఎంతమంది ఓటర్లు ఉన్నారు; గతంలో నమోదైన మరణాల సంఖ్య; ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్య వంటి వివరాలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపింది. బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే. అంతకుముందు జులై 10న చేపట్టిన విచారణ సందర్భంగా.. బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది. అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. ఉదాహరణగా ఒక చిన్న అసెంబ్లీ నియోజకవర్గంలో నివసిస్తున్న 12 మందిని చనిపోయినట్టు- పేర్కొన్నారని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ) తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించ లేదని అన్నారు. పోల్ ప్యానల్ సరైన విధానాన్ని అనుసరించకపోవడం వల్ల పెద్ద సంఖ్యలో ఓటర్ల తొలగింపు జరిగిందని, ముఖ్యంగా అవసరమైన దరఖాస్తులు సమర్పించలేక పోయిన వారిపై ఈ ప్రభావం ఉంటుందని అన్నారు. 2003 ఓటర్ల జాబితాలో పేరున్న వారిని కూడా కొత్తగా ఫామ్‌లు సమర్పించమనడం, అలా చేయని పక్షంలో రెసిడెన్స్‌లో ఎలాంటి మార్పు లేనప్పటికీ వారిని తొలగించడం జరుగుతుందన్నారు. ఈసీఐ ప్రకటించిన గణాంకాల ప్రకారం 7.24 కోట్ల మంది అవసరమైన ఫామ్స్ దాఖలు చేశారని, అయినా 65 లక్షల మంది ఓటర్ల పేర్లు సరైన వెరిఫికేషన్ లేకుండా తొలగించారని అన్నారు. పేర్ల తొలగింపును బలపరచే ఎలాంటి సర్వే నిర్వహించ లేదని అఫిడవిట్‌లో ఎన్నికల కమిషన్ అంగీకరించిందని ఆయన పేర్కొన్నారు. కాగా, ఇటువంటి ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్టు-, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్టు- ప్రకటించడం వంటి తప్పదాలని సరిదిద్ద వచ్చన్నారు. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని కోర్టుకు విన్నవించారు. ఈ క్రమంలోనే వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. ఇదిలా ఉండగా.. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ఇప్పటికే పూర్తయ్యింది. ఈ నెల 1న ముసాయిదా జాబితాను ప్రచురించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టక ముందు రాష్ట్రంలో మొత్తం నమోదిత ఓటర్ల సంఖ్య 7.9 కోట్లుగా ఉండగా, ముసాయిదాలో అది 7.24 కోట్లకు తగ్గింది. సెప్టెంబర్ 30న తుది జాబితాను ప్రకటించనున్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి.

## మూడు రాష్ట్రాల్లో సెమీ కండక్టర్ ప్రాజక్టుల ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. దేశంలో సెమీ కండక్టర్ ఎకో సిస్టమ్ గణనీయంగా ఊపందుకుంటున్న వేళ తాజా నిర్ణయం మరింత ప్రయోజనకరంగా మారనుంది. ఇప్పటికే దేశంలో ఆరు సెమీ కండక్టర్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉండగా.. తాజాగా కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన నాలుగు కొత్త ప్రాజెక్టులతో ఈ సంఖ్య మొత్తంగా 10కి చేరింది. 2034 నాటికి నైపుణ్యం కలిగిన వారికి మరింతగా ఉపాధి అవకాశాలు సృష్టించడంలో ఇవి కీలకంగా పనిచేయనున్నాయి. ఎలక్ట్రానిక్ తయారీ ఎకోసిస్టమ్‌కు ఉత్ప్రేరకంగా పనిచేయడం ద్వారా ఇవి పరోక్షంగా అనేక ఉద్యోగాల కల్పనకు ఉపయోగపడనున్నాయి టెలికాం, ఆటోమోటివ్; డేటా సెంటర్లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్‌లో సెమీకండక్టర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కొత్తగా ఆమోదించిన ఈ నాలుగు కొత్త సెమీకండక్టర్ ప్రాజెక్టులు దేశంలో సాంకేతిక పరిజ్ఞానంలో స్వావలంబన సాధించడంలో, ఆత్మనిర్భర్ భారత్‌ను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని కేంద్రం పేర్కొంది. ఏపీకి సెమీ కండక్టర్ల ప్రాజెక్టు కేటాయిస్తూ కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ నేతృత్వంలో సెమీ కండక్టర్ తయారీ ఏపీకి వస్తోందన్నారు. రాష్ట్రానికి సెమీకండక్టర్ తయారీ ప్రాజెక్టును మంజూరు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు చెబుతూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ దక్షిణ కొరియాకు చెందిన కంపెనీతో 96 మిలియన్ యూనిట్ల వార్షిక సామర్థ్యంతో ఒప్పందం కుదుర్చుకుంటుందని తెలిపారు. సెమీకండక్టర్లను మొబైల్ ఫోన్లు, సెట్ టాప్ బాక్సులు, ఆటోమొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ అప్లికేషన్స్‌లో ఉపయోగిస్తారని.. తద్వారా ఆత్మనిర్భర భారత్‌కు ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని లోకేశ్ పేర్కొన్నారు.

## తెలంగాణకు భారీ వర్ష సూచనతో అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలపై 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు సూచించిన సీఎం.. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫర్స్ అందుబాటు లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కూల్స్, కాలేజీలు, ఐటీ- సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయంలో బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు ఉన్న జిల్లాలకు ముందే సిబ్బందిని తరలించాలని అన్నారు.ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు- చేయాలని రేవంత్ అన్నారు. వైద్యులు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలని తెలిపారు. భారీ వర్షాలు, రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను నియమించాలని అన్నారు.

## గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి

(మొదటి పేజీ తరువాయి)

రాము అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. స్టేడియానికి చెందిన స్థలాన్ని ఆస్పత్రి కోసం బదలాయిస్తూ తీసుకున్న నిర్ణయం ఏకపక్షమని, పట్టణ ప్రాంతాల అభివృద్ధి చట్టాలకు విరుద్ధమని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆ స్టేడియంలో పాఠశాల ఉందని, విద్యార్థులకు చెందిన ఆటస్థలంలో ఆస్పత్రి నిర్మాణం సరికాదన్నారు. ప్రస్తుతం మైదానం కూల్చివేత పనులు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ఇతర పాఠశాలల్లో సర్దుబాటు- చేసినట్లు- అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. పేదలకు వైద్య సదుపాయం అందించడానికే ఆస్పత్రి నిర్మాణం జరుగుతోందన్నారు. ఎంత స్థలంలో నిర్మాణం చేపడుతున్నారని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ఎంత స్థలంలో కడుతున్నాం.. ఎంత ఖాళీ స్థలం ఉంటుంది తదితర పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయడానికి గడువు కావాలని ఏజీ కోరారు. దీనికి అనుమతిస్తూ విచారణను సెప్టెంబర్ 26కు వాయిదా వేసింది. ఆలోగా ఆస్పత్రి తరలింపునకు సంబంధించి పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

## చెరువులో మునిగి కవల సోదరుల మృతి

**కామారెడ్డి,ఆగస్టు 12(తెలుగు వెలుగు):** స్నానం కోసం చెరువుకు వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు గల్లంతైన సంఘటన కామారెడ్డి జిల్లాలో చోటుచేసుకొంది. ఎస్ఐ రంజిత్ తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని తిమ్మకుపల్లికి చెందిన కవల సోదరులు రామ్, లక్ష్మణ్(13)లు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. సోమవారం సాయంత్రం స్కూల్ నుంచి ఇంటికి వచ్చి సమీపంలోని చెరువుకు స్నానానికి వెళ్లారు. చెరువు లోతు ఎక్కువగా ఉండటంతో ఈత రాక ఇద్దరూ మునిగిపోయి గల్లంతయ్యారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా గజ ఈతగాళ్ల సహాయంతో వెతికించడంతో మంగళవారం ఉదయం ఇద్దరు అన్నదమ్ముల మృతదేహాలు బయటపడ్డాయి. కవల సోదరుల మృతితో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలముకొన్నాయి.

## ఎసిబికి చిక్కిన మహిళా ఉద్యోగి

(మొదటి పేజీ తరువాయి)

వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో ఏసీబీ అధికారులకు ఓ మహిళా ఉద్యోగి లంచం తీసుకుంటూ దొరికింది. రంగారెడ్డి జిల్లా ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్ చెప్పిన వివరాల ప్రకారం .. రెవెన్యూ సెక్షన్లలో పనిచేస్తున్న సుజాత అనే మహిళా ఉద్యోగిని రూ.15 వేల లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు . నవాబుపేట మండల పరిధిలోని రెండు ఎకరాల అసైన్డ్ భూమి విషయంలో తహశీల్దార్ కార్యాలయానికి ప్రొసిడింగ్ కాపీ పంపించడానికి మహిళా ఉద్యోగి సుజాత 20 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసింది . కలెక్టర్ సంతకం కోసం టేబుల్ మీద ఫైల్ పెట్టడానికి 5 వేల రూపాయలు ముందుగానే ఫోన్ పే ద్వారా తీసుకుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏసీబీకి ప్రభుత్వం ఫ్రీహ్యాండ్ ఇచ్చింది. అవినీతి అధికారులు ఏ శాఖలో ఉన్నా.. ఏ హోదాలో ఉన్నా.. ఉపేక్షించొద్దని తేల్చిచెప్పింది. ఫిర్యాదులు రాగానే వెంటనే రంగంలోకి దిగాలని ఆదేశించింది. దీంతో లంచాల విషయం తెలిస్తే తమకు సమాచారం అందించాలంటూ టోల్ ఫ్రీ నంబర్ కు, వాట్సాప్ నంబర్ ను జనంలోకి విస్తృతంగా ఏసీబీ అధికారులు తీసుకెళ్తున్నారు.

## సింగూర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న భారీ వరద

**పుల్కల్: ఆగస్టు 12(తెలుగు వెలుగు):**సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని సింగూరు ప్రాజెక్టుకు వరద వచ్చి చేరుతోంది. మంగళవారం సాయంత్రం వరకు ఇన్ఫ్లో 5170 క్యూసెక్కులు వచ్చి చేరగా, సాయంత్రానికి వరద భారీగా కొనసాగుతుంది. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29.917 టీఎంసీలు ఉండగా, ప్రస్తుతం ప్రాజెక్టులో 21.997 టీఎం సీల నీరు నిల్వ ఉంది. అందులో సింగూరు ఎడమ కాల్వ ద్వారా 60 క్యూసెక్కులు, తాలెల్మ ఎత్తిపోతల పథకానికి 33 క్యూసెక్కులు, హెచ్ఎండబ్ల్యూఎస్కు 80 క్యూసె క్కులు, మిషన్ భగీరథకు 70 క్యూసెక్కులు, 390 క్యూసె క్కులు ఆవిరైపోతున్నదని పాజెక్టు డిఈ నాగరాజు తెలిపారు. దిగువకు వెళ్తున్న వరద 633 ఉంటుందని దిగువ ప్రాంతాన మత్స్యకారులు గాని పశు కాపరులు కానీ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం, 13 ఆగస్టు 2025



## వెల్ఫేర్ బోర్డు నిధులు కార్మికుల సంక్షేమానికి ఖర్చుచేయాలి



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వెల్ఫేర్ బోర్డు ద్వారా సేకరించిన నిధులను కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా పెండిరగ్లో ఉన్న క్లైములను తక్షణమే పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటం రాజు డిమాండ్ చేశారు. మంగళవారం భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో తాపీ కార్మికుల మండల కమిటీ సమావేశం కనితి సరసారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కోటం రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను సక్రమంగా కార్మికుల సంక్షేమానికి ఉపయోగించకుండా రాష్ట్ర ప్రభుత్వం సొమ్మొకడిది సోకు మరొకరిది అన్నట్లు నిధులను దారిమల్లిస్తుందని కార్మికులు కు అవసరంలేని వాటిపైన వృధా ఖర్చు పెడుతుందని అన్నారు. లేబర్ కోడ్ల పేరుతో భవననిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును సోషల్ సెక్యూరిటీ కోడ్ లోకి చేర్చి ,ఇప్పుడు అందుతున్న సంక్షేమ పథకాలను కూడా కార్మికుల అందకుండా మోడీ సర్కార్ చేస్తుందని అన్నారు. ప్రతి ప్రభుత్వ ప్రైవేటు నిర్మాణాల నుండి సెస్ నిధులు వసూలు చేయడంలో వసూలు అయిన నిధులు కార్మికుల్లో సంక్షేమం కోసం ఖర్చు చేయడంలో కార్మిక శాఖ ఘోరంగా విఫలం చెందిందని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి, ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు చెన్నారావు, తిరుమల శెట్టి వెంకన్న బాబు, శ్రీనివాస్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు,అభాగ్యులకు ఆపన్న హస్తంల ముఖ్యమంత్రి సహాయ నిధి: టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు, అభాగ్యులకు ఆపన్న హస్తంలో పనిచేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం లో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 2,32,500రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కూకట్పల్లి నియోజకవర్గం శ్రీ హేమ దుర్గ భవన్ లో గల కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నలుగురు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మయ్య, సునీల్ యాదవ్ ,గోపాల్ చౌదరి, కర్కే నాగరాజ్, సలీం, సోను ,శ్రీనివాస్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆల్విన్ కాలనీలోని తులసినగర్‌లో కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ పర్యటన...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** భారీ వర్షాలతో ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసి నగర్ లో వరద నీరు పొంగి రోడ్ల మీద ప్రవహిస్తూ కాలనీ వాసులకు ఇబ్బందిగా ఉందన్న విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎమ్.సి ఇంజినీరింగ్ విభాగం మరియు జల మండలి అధికారులతో కలిసి పర్యటించి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఊటనీరు పొంగి డ్రైనేజీ లైన్ గుండా రోడ్లపైకి ప్రవహించడంతో నీరుతో పాటు మట్టి కూడా రోడ్డుపైకి వచ్చి కాలనీ వాసులకు సమస్య ఏర్పడిందని అన్నారు. వెంటనే వరద నీటి ప్రవాహం ఆగేలా చర్యలు తీసుకుని, రోడ్డుపై ఉన్న మట్టిని కూడా తొలగించి శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. ఇప్పుడున్న డ్రైనేజీ లైన్ చిన్నగా ఉండి, నివాసాలు పెరగడంతో నిత్యం నిండిపోయి సమస్య ఏర్పడుతుందని, తొందరలో పెద్ద లైన్ నిర్మించి సమస్యకు శాశ్వత పరిష్కరం చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఇ శ్రావణి, స్థానిక నాయకులు సమ్మారెడ్డి, మల్లేష్ గౌడ్, రమేష్, పోశెట్టిగౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## 69 అడుగుల జాతీయ జెండాతో ఉజ్వల విద్యార్థుల ర్యాలీ




**సదాశివపేట ఆగస్టు 12 తెలుగు వెలుగు ప్రతినిధి:** పట్టణంలోని ఉజ్వల జూనియర్ కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపక బృంతం 'స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో భాగంగా 69 అడుగుల భారీ జాతీయ జెండా తో పట్టణంలో కాలి నడక నిర్వహించారు. పట్టణ పుర వీధుల గుండా సాగిన ఈ రాలిలో విద్యార్థులు చేసిన జాతీయ నినాదాలు పలువురిని ఆకర్షించాయి. ఈ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అధితిగా ఎస్సై నగేష్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే దేశం పట్ల దేశభక్తిని పెంపొందించుకోవాలని, భవిష్యత జీవితంలో కష్టపడి సమాజానికి, దేశానికి ఏదో ఒక రూపంలో సేవ చేయాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో జాతీయ భావం మరియు దేశ పట్ల దేశభక్తిని పెంపొందించటమే ఈ క్లాలీ యొక్క ముఖ ఉద్దేశమని విద్యార్శలు అన్ని రంగాల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రపంచ దేశాల్లో భారతదేశం యొక్క పేరును మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నగేష్ మరియు పోలిస్ సచ్చింది, కళాశాల ప్రిన్సపాల్ కూచి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ అమరేందర్ రెడ్డి, డైరక్టర్లు రఘువర్దన్ రెడ్డి, కరస్పాండెంట్ పోల వేవటేశం, లెక్చరర్లు సునీత, సమీర్, నర్సిములు, నవాబ్, నరేష్, వరలక్ష్మి, జీవిత, ప్రియాంక, సంగమేశ్వర్ రెడ్డి, ప్రవీణ్, గంగయ్య, రాజు, మమత, లావణ్య, స్వాతి 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై జిల్లా ప్రజలలో అవగాహన కలిపించాలి..

### సైబర్ నేరాల కట్టడిలో సైబర్ వారియర్స్ బాధ్యత కీలకం..

### సైబర్ వారియర్స్ టి-షర్ట్స్ అందజేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.








**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 12 తెలుగు వెలుగు ప్రతినిధి:** పోలీసు కార్యాలయంలో సైబర్ వారియర్స్ తో నిర్వహించిన, సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ సైబర్ వారియర్స్ కు టి-షర్ట్ లను అందజేశారు. అనంతరం వివిధ పోలీస్ స్టేషన్ ల నుండి వచ్చిన సైబర్ వారియర్స్ తో మాట్లాడుతూ.. సైబర్ నేరాల కట్టడికి అవగాహన ఒక్కటే మార్గమని, సైబర్ నేరాలను అరికట్టడానికి ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. సైబర్ నేరాలకు సంభందించి, సైబర్ వారియర్స్ కు వచ్చిన ఫోన్ కాల్స్ కు త్వరితగతిన స్పందించి, బాధితులకు కచ్చితత్వంతో కూడిన సమాచారం అందించాలని అన్నారు. సైబర్ వర్టికల్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, జిల్లాను ముందు వారుసలో ఉంచడానికి కృషి చేయాలని సైబర్ వారియర్స్ కు సుచించారు. పోలీసు స్టేషన్ల వారీగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రివార్డ్ లను అందించడం జరుగుతుందని ఎస్పీ గారు అన్నారు. ఈ సమీక్షలో డి4సి డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, డి4సి ఇన్స్పెక్టర్ రవి కుమార్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్. సైబర్ సెల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నాచారంలో ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణలో జారె

### • ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి తుమ్మల



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని దమ్మపేట మండలం నాచారం గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగు సినీ పరిశ్రమ మహానటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం ఎన్టిఆర్ విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ప్రజాసేవలో నిలిచిన మహానుభావులని ఆయన స్ఫూర్తి తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు.



## సదాశివపేట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### • విధులకు హాజరు కాని డాక్టర్లపై కలెక్టర్ అసహనం వ్యక్తం







**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 12 తెలుగు వెలుగు ప్రతినిధి:** సదాశివపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల నాణ్యత, రోగులకుఅందిస్తున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఉదయం సమయంలో ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కలెక్టర్ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రవేశించి, అక్కడిపరిస్థితులను సమీక్షించారు. తనిఖీ సమయంలో ఉద్యోగుల హాజరు నమోదు రిజిస్టర్ పరిశీలించి, విధులకు హాజరు కాని కొంతమంది డాక్టర్లపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. విధుల్లో సమయానికి హాజరయ్యేలా సూచనలు చేశారు. వైద్య సిబ్బంది సమయానికి హాజరయ్యేలా బయోమెట్రిక్ హాజరు వ్యవస్థను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మెడిసిన్ రిజిస్టర్ను పరిశీలించిన కలెక్టర్ , రోగులకు ఇవ్వాల్సిన మందుల చీటీని డాక్టర్లు పద్ధతి ప్రకారం కాకుండా తెల్ల కాగితంపై రాసి ఇస్తున్నారని గుర్తించారు. అలా రాయడం పారదర్శకత కాదని స్టాండర్డ్ ప్రిస్క్రిప్షన్ ప్యాడ్‌లను ఉపయోగించాలని వైద్యులకు సూచించారు. మందుల సరఫరా, స్టాక్ వివరాలు స్పష్టంగా నమోదు చేసి ఉండాలని ఆదేశించారు. అవసరమైన మందులు నిల్వలో ఉన్నాయా,రోగులకు అందించే ఔషధాల సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని,ఆదేశించారు . ఆసుపత్రి లో పేషెంట్లకు అందిస్తున్న భోజన మెనూ, వంట నాణ్యత, పరిశుభ్రతను ప్రత్యక్షంగా పరిశీలించారు చేశారు. ఆహారం రుచి, నాణ్యతను పరిశీలించి, భోజనం సమయానికి అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా పేషెంట్లతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. మందులు సమయానికిఅందుతున్నాయాడాక్టర్లు, నర్సులు సరైన సమయానికి అందుబాటులో ఉన్నారా, శుభ్రత, ఆహారం వంటి అంశాలలో ఎలాంటి సమస్యలు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రతలో ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సరిచేయాలని, నిరంతర శుభ్రత పాటించాలని సూచించారు. ఈసందర్భముగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ ... జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు ప్రతి వైద్య సిబ్బంది తమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించాలని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులపై ఆధారపడుతున్నందున, వారికీ అందిస్తున్న వైద్యసేవల నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా చూడాలని వైద్యులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి ,మండల పరిషత్ అధికారిణి లక్ష్మి , మునిసిపల్ కమిషనర్ ఉమ , వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వికారాబాద్ కలెక్టరేట్‌లో ఏసీబీ సోదాలు..

### లంచం తీసుకుంటూ అడ్డంగా బుక్కైన మహిళా ఉద్యోగి




**వికారాబాద్ ఆగస్టు 12 తెలుగు వెలుగు ప్రతినిధి:** తెలంగాణ వ్యాప్తంగా అవినీతి అధికారుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది ఏసీబీ. లంచం తీసుకుంటున్న ప్రభుత్వ అధికారుల భరతం పడుతోంది. ఫిర్యాదులు వచ్చిన వెంటనే రంగంలోకి దిగి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంటోంది ఏసీబీ. అయినా ప్రభుత్వ అధికారుల తీరు మారడం లేదు. లంచాల కోసం టేబుల్ కింద చేయిపెడుతున్నారు. లేటెస్ట్ గా ఆగస్టు 12న వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో ఏసీబీ అధికారులు సోదాలు చేయగా ఓ మహిళా ఉద్యోగి లంచం తీసుకుంటూ దొరికింది. రంగారెడ్డి జిల్లా ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్ చెప్పిన వివరాల ప్రకారం .. రెవెన్యూ సెక్షన్లలో పనిచేస్తున్న సుజాత అనే మహిళా ఉద్యోగిని రూ.15 వేల లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. నవాబుపేట మండల పరిధిలోని రెండు ఎకరాల అసైన్డ్ భూమి విషయంలో తహశీల్దార్ కార్యాలయానికి ప్రొసిడింగ్ కాపీ పంపించడానికి 20 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసింది మహిళా ఉద్యోగి సుజాత. కలెక్టర్ సంతకం కోసం టేబుల్ మీద ఫైల్ పెట్టడానికి 5 వేల రూపాయలు ముందుగానే పోన్ పే ద్వారా తీసుకుంది సుజాత. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏసీబీకి ఫ్రీ హ్యాండ్ ఇచ్చింది. అవినీతి అధికారులు ఏ శాఖలో ఉన్నా.. ఏ హోదాలో ఉన్నా.. ఉపేక్షించొద్దని తేల్చిచెప్పింది. ఫిర్యాదులు రాగానే వెంటనే రంగంలోకి దిగాలని ఆదేశించింది. దీంతో లంచాల విషయం తెలిస్తే తమకు సమాచారం అందించాలంటూ టోల్ఫ్రీ నంబర్ను, వాట్సాప్ నంబర్ను జనంలోకి విస్తృతంగా ఏసీబీ అధికారులు తీసుకెళ్తున్నారు...

## కెపిహెచ్బిలో రిటైర్డ్ ఎమ్మార్వో ఇంట్లో చోరీ... బంగారం డబ్బు దోచుకుని వృద్ధ దంపతులపై దాడి చేసిన దొంగలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కెపిహెచ్బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో రిటైర్డ్ ఎమ్మార్వో ఇంట్లో అర్ధరాత్రి చొరబడిన దొంగలు బంగారు నగదు దోచుకోవడమే కాకుండా వృద్ధ దంపతులపై దాడి చేసి గాయపరిచిన సంఘటన చోటుచేసుకుంది. కెపిహెచ్బి కాలనీలోని ఏడవ ఫేసులో పదవి విరమణ పొందిన ఎమ్మార్వో మహేశ్వర రావు (88) అతని భార్య సరస్వతి (80) నివాసం ఉంటున్నారు. అయితే సోమవారం అర్ధరాత్రి ముగ్గురు దొంగలు స్క్రూ డ్రైవర్ రాడ్ల సహాయంతో రిటైర్డ్ ఎమ్మార్వో ఇంటి తాళాన్ని పగలగొట్టికి ఇంట్లోకి ప్రవేశించారు. దొంగల అలికిడి విని లేచిన దంపతులను బెదిరించి సరస్వతి మెడలో ఉన్న నాలుగు తులాల మంగళసూత్రాన్ని, అలాగే ఆసుపత్రి కోసం బీరువాలో దాచుకున్న నగదును దోచుకున్నారు. అంతటితో ఆగకుండా దుండగులు వృద్ధ దంపతులపై దాడి చేశారు. ముగ్గురు దొంగలు పక్కనే ఉన్న రామ్ రెడ్డి అనే వ్యక్తి ఇంట్లో కి ప్రవేశించి దొంగతనం చేయడానికి ప్రయత్నించడంతో చదువుకుంటున్న అతని కూతురు దొంగలను చూసి అరవడంతో చుట్టుపక్కల వారు లేచారు. దీంతో వారు 100 కి డయల్ చేయడంతో దొంగలు అక్కడినుండి పరారయ్యారు. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ విషయమై కూకట్పల్లి ఏసీబీ రవి కిరణ్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను త్వరలోనే పట్టుకుంటామని సంఘటన స్థలానికి సిసిఎస్, క్లూస్ టీం ద్వారా విచారణ నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం


# విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, సామాజిక సమరసత సాధన కోసం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎల్లప్పుడూ ముందు ఉంటుంది.









**సదాశివపేట ఆగస్టు 12 తెలుగు వెలుగు ప్రతినిధి:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సదాశివపేట శాఖ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థి అభినందనసభ నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏబీవీపీ తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి తోట లవణ్ కుమార్ మరియు మోటివేశినల్ స్పీకర్ శ్రీనివాస్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్బంగామాట్లాడుతూ. విధ్యార్థి సంఘాలనగానే విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం దర్నాలు, రాస్తారోకోలు చేసి ట్రేడ్ యూనియన్ లుగా కనిపిస్తుంటాయి. కాని విద్యార్థి పరిషత్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి ఉద్యమాలు నిర్వహించడంలో ముందుండడంతోపాటు, విద్యారంగమంతా ఒక కుటుంబమనే భావనను విద్యార్థులలో కలుగ జేస్తున్నది. స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్లు, సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కార్పోరేట్ కాలేజీల అక్రమాలు అధిక ఫీజులు, విద్యార్థుల ఆత్మహత్యలు, ప్రభుత్వ విద్యాలలోపేతం తదితర విద్యారంగ సమసయ్యల పరిష్కారం కోసం దర్నాలు, రాస్తారోకోలు, కలెక్టరేట్ ముట్టడి, అసెంబ్లీ సచివాలయ అంచెలంచెల భద్రతలను సైతం చేధించిదుసుకుపోవడం, తుపాకి గుండుకు గుండెను చూపి ఎంతటి తెగింపునైనా ప్రదర్శించడం అనేక సందర్భాలలో విద్యార్థి పరిషత్ కార్యకర్తలు ప్రదర్శించినారు. విద్యారంగలో అవినీతి అక్రమాలను ఎప్పటికప్పుడు బయటపెట్టి విద్యా సంస్థలను పరిరక్షించిన సందర్భాలనేకం ఉన్నాయని వారు అన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం కోసం ఉత్తమ విద్యార్థి అభినందనసభలు, ప్రతిభా పురస్కారాలు, ఇంజనీరింగ్ విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయడం కోసం "సృజన" మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా "నైపుణ్య" మేనేజిమెంట్ విద్యార్థుల కోసం "చేతన" లా విద్యార్థుల కోసం, ధన్వంతరి, యువక్రాంతి క్రీడోత్సవాలు, స్త్రీశక్తి దివస్ Hetitage పేరుతో Sports, Games, Cultural Activites లాంటి విభిన్న కార్యక్రమాలను ABVP నిర్వహిస్తున్నది అన్ని వర్గాల విద్యార్థులకు కార్య విస్తరణ గాను ABVP వివిధ ఆయామాలను ఏర్పాటు చేసి విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీస్తున్నాయి SFD



(Student For Development) పేరుతో జల్, జమీల్, జంగల్, అనే నివాదంతో పర్యావరణ కార్యక్రమాలతో ముందుకు పోతుంది, 370 ఆర్టికల్ రద్దులో ABVP కీలక పాత్ర పోషించింది. విద్యార్థులకు నైపుణ్య కార్యక్రమాలు పర్సనాలిటీ డెవలమ్మెంట్ తరగతులు భవిష్యత్తు కార్యక్రమాల గురించి విద్యార్థులకు వివరించడం జరుగుతుంది. ఇంజనీరింగ్ విద్యార్థుల్లో



ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసే సమాజానికి ఉపయోగపడేలాగా వారిని తయారు చేయడం, మెడిసిన్ వాళ్లకు మెడిసిన్ గిరిజన విద్యార్థులకు వనవాసి పేరుతో వారి కార్యక్రమాలు నిర్వహించడం. రాష్ట్రీయ కళా మంచ్ పేరుతో విద్యార్థుల్లో ఉన్న కలలను వెలికి తీయడం ఇలా అనేక కార్యక్రమాలు విద్యార్థి పరిషత్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, సామాజిక సమరసత సాధన కోసం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎల్లప్పుడూ ముందు ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రాజు, నగర కార్యదర్శి కృష్ణ, ఖేల్ కన్వీనర్ వినయ్, నగర సంయుక్త కార్యదర్శులు శివమని, జశ్వంత్, ఉపాధ్యక్షులు మనోజ్, పాండు,నగర హాస్టల్ కన్వీనర్ రాకేష్. కార్యకర్తలు వల్లభ, అమరదీప్,సిద్దార్థ, ఓంకార్,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే హక్కుల సాధన..



- అన్ని సంఘాలతో కలిసి నడిస్తేనే న్యాయం..మన డిమాండ్ల సాధనకు రాజకీయ జెపిసి..
- మేధావులు, మన సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం..
- స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం..
- ముదిరాజ్ ల అభ్యున్నతికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది..
- బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చేలా ముఖ్యమంత్రి రేవంత్ ను ఒప్పిద్దాం...
- నీలం మధు ముదిరాజ్..
- టి.ఎం.పి.ఎస్ ఆవిర్భావ సభ గ్రాండ్ సక్సెస్...
- రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా వచ్చిన ముదిరాజులు..
- టి ఎం పి ఎస్ లోగో ఆవిష్కరించిన నీలం..
- ఎర్ర సత్యం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు..
- 25 మంది పీహెడి స్కాలర్స్ కి ఘన సత్కారం..

**మేడ్చల్ ఆగస్టు 12 తెలుగు వెలుగు ప్రతినిధి:** అన్ని ముదిరాజ్ సంఘాలు ఐక్యతతో ముందుకు సాగితేనే మనజాతిహక్కులు సాధించుకోవడం సాధ్యపడుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.మంగళవారం హైదరాబాద్ మేడ్చల్ పరిధిలోని కండ్లకోయ నిమ్మల కన్వెన్షన్ హాల్లో జరిగిన తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి (టి.ఎం.పి.ఎస్) ఆవిర్భావ సభకు ఆయన ముఖ్యఅతిథిగాహాజరయ్యారు. ముదిరాజ్ హక్కుల కోసం పోరాడిన మహానేత స్వర్గీయ ఎర్ర సత్యం వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముదిరాజ్ సమాజానికి చెందిన పీహె డి పూర్తి చేసిన 25 మంది స్కాలర్స్ ను సత్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ ముదిరాజ్ జాతి హక్కుల సాధనకు తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. మత్స్యకారుల దిర్ఘకాలిక సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా టిఎంపిఎస్ ను ఏర్పాటును తను స్వాగతిస్తున్నానని ఈ సంస్థకు తన సంపూర్ణ మద్దతు అందిస్తానని స్పష్టం చేశారు. మన ముదిరాజ్ జాతి మనుగడ కోసం మన హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంఘాలన్నీ ఒకే




తాటిపైకి వచ్చి ఉద్యమించేలా టీఎంపీఎస్ చొరవ తీసుకోవాలని సూచించారు. ఐక్యమత్యంతో ముందుకు సాగితేనే మన హక్కులని సాధించుకోవచ్చన్నారు. అందుకు ప్రతి ముదిరాజ్ బిడ్డ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు మన జాతి బిడ్డలు రాజకీయంగా ఎదగకుండా కుట్రలు చేశారని ఆ కుట్రలను చేధించుకుని మనం రాజకీయంగా ఎదగాలన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో మెజార్టీగా ఉన్న ముదిరాజులు రాబోయే స్థానిక






సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి ఎంపీపీలుగా, జడ్పిటిసిలుగా, సర్పంచులు గా రాణించాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి పది నుంచి 15 మంది ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా మన జాతి బిడ్డలు పోటీ చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. మన హక్కుల సాధన తో పాటు రాజకీయంగా మన జాతి బిడ్డలు రాణించాలంటే రాజకీయ జేఏసీగా ఏర్పడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందుకు మన జాతి మేధావులతో పాటు అన్ని సంఘాలతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించుకుని అందరి సలహాలు సూచనలతో ముందుకు సాగుదామని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మన ముదిరాజ్ కులాన్ని బీసీడీ నుంచి బీసీల ఎలోకి మార్చుతామని స్పష్టమైన హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణను పాలించిన గత ముఖ్యమంత్రి ఎన్నడు మన ముదిరాజుల అభ్యున్నతి కోసం మన హక్కుల కోసం ఏనాడు మాట్లాడలేదని ఎద్దేవా చేశారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిసారి మన ముదిరాజుల అభ్యున్నతి కోసం కృషి చేయడమే కాకుండా మన బిడ్డలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాడని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో మన ప్రధాన డిమాండ్ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చే ప్రక్రియ ను ప్రారంభించేందుకు కృషి చేస్తానన్నారు. అందుకుగాను త్వరలో మన జాతి మేధావులు, వ్యాపారులు, సంఘాలతో కలిసి ముఖ్యమంత్రిని కలుద్దామని విజ్ఞప్తి చేశారు. గీత కార్మికులలో 50 ఏళ్లు దాటిన వారికి ఇస్తున్న పెన్షన్ మాదిరిగానే మత్స్యకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి మత్స్యకారులకు పెన్షన్ అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో TMPS రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గం,వివిధ జిల్లాల మత్స్యశాఖ అధ్యక్షులు,రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన వేలాది ముదిరాజులు, తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఇన్స్పైర్,ఇగ్నైట్

# కార్యక్రమంకు శ్రీకారం




### - పాల్గొన్న ఐటిడిఎ పిఓ రాహుల్

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వారావుపేట నియోజకవర్గంలో విద్యార్థుల చదువుల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు భవిష్యత్తు పట్ల స్పష్టమైన దిశా నిర్దేశం చూపించేందుకు ఇన్స్పైర్, ఇగ్నైట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాదు నుండి ప్రత్యేకమైన మోటివేషన్ స్పీకర్లను ఆహ్వానించి స్థానిక ముస్లిం మైనారిటీ బాలికల పాఠశాల, ఏజీహెచ్ఎస్ బాలికల పాఠశాల, మద్దికొండ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఈ కార్యక్రమాలు చేపట్టారు. ఇన్స్పైర్ మైండ్స్, ఇగ్నైటింగ్ సోల్స్ సభ్యులు విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, లక్ష్యసాధన, భవిష్యత్తు ప్రణాళిక వంటి అంశాలపై చక్కని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన సంస్థ వ్యవస్థాపకులు లక్ష్మారెడ్డికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ విద్య అనేది




కేవలం పాఠ్యపుస్తకాల వరకే పరిమితం కాకుండా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు మనసులో అగ్ని వెలిగించాలనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్, మోటివేషన్ స్పీకర్స్ జైపాల్, రంజిత్, సుధాకర్, రామ్, శ్రవణ్, అయ్యప్ప, సురేంద్ర, నవీన్, ఖాసీం, మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ రావు, స్థానిక అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రత్యక్షం ప్రజల పక్షం
బుధవారం, 13 ఆగస్టు 2025


## జర్నలిస్టు రంజిత్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కూకట్పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు...




**కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన టీ న్యూస్ రిపోర్టర్ రంజిత్ తండ్రి ఎడ్ల వీరయ్య ఇటీవల స్వర్గస్తులైనారు. ఈ సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్పల్లి కోఆర్డినేటర్ సతీష్ అరోరాలు కలిసి మహబూబాద్ జిల్లా రాజోలు గ్రామంలోని వారి స్వగృహం నందు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఓడినా గెలిచినా నల్లమిల్లి కుటుంబంతో "దత్తుడు శ్రీను"



**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**క్రమ శిక్షణ కు మారుపేరు, రాజకీయ రంగంలో అడుగుపెట్టిన మొట్టమొదటి సారే తెలుగు దేశం పార్టీలో చేరి అప్పటి నుండి ఇప్పటి వరకు ఎన్ని కష్ట నష్టాలు ఎదురైన, పార్టీ గెలిచిన ఓడిన "నల్లమిల్లి" కుటుంబం తోనే అడుగులు వేస్తూ తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను) కు మరోసారి వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ పదవి దక్కడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.నీతికి నిజాయితీ కి పెట్టింది పేరు,పదవికి వన్నె తెచ్చే నేత దత్తుడు శ్రీను.రాజకీయ నిబద్ధత కలిగిన నేత నేనున్నాను అంటూ ప్రజలకు అండగా నిలిచిన కొవ్వూరి శ్రీనివాసరెడ్డి దత్తుడు (శ్రీను) ఇంకా మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆయన శ్రేయస్సు కోరే పలువురు నేతలు కోరుకుంటున్నారు.కాగా అనపర్తి, కుతుకులూరు, పందలపాక, సింగంపల్లి సొసైటీ చైర్మన్లు గా నియమితులైన కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), నల్లమిల్లి సుబ్బారెడ్డి, పడాల సూర్యనారాయణ రెడ్డి,యానాల కొండయ్య ను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం రామవరంలో వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు గా నూతనంగా నియమితులైన దత్తుడు శ్రీను, సుబ్బారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, యానాల కొండయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చేదిగా "పులివెందుల" జడ్పిటిసి ఎన్నిక: మాజీ ఎమ్మెల్యే సత్తి



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నిక తక్షణమే రద్దు చేయాలని ఉప ఎన్నికల్లో టిడిపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని నియంతృత్వ పాలన కంటే ఘోరమైన అరాచకాన్ని సృష్టించిందని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో ప్రజాస్వామ్య బద్ధంగా జరగని ఈ ఎన్నికలు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఒక్క జడ్పిటిసి కోసం ఎంతటి అరాచకాలకు పాల్పడిన టిడిపికి తమ పనితీరు పట్ల నమ్మకం లేదని దీంతో స్పష్టంగా అర్థమవుతుందని పేర్కొన్నారు. జమ్మలమడుగు ఇతర ప్రాంతాల నుండి టిడిపి గుంపులను రప్పించి పాల్పడ్డారని మాజీ ఎమ్మెల్యే సత్తి ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఎన్నిక తక్షణమే రద్దుచేసి నిష్పక్షపాత వాతావరణంలో మళ్లీ నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే సత్తి డిమాండ్ చేశారు.

## యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో మెకానికల్ థ్రాంబెక్టమీ చికిత్స విజయవంతం

**హన్మకొండ ఆగస్టు 12:** కాళ్ల నరాల్లో రక్తం గడ్డకట్టే (బ్లడ్ క్లాట్) వ్యాధికి యశోద ఆసుపత్రిలో చేసే "మెకానికల్ థ్రాంబెక్టమీ" చికిత్స విజయవంతమైందని ఆసుపత్రి డాక్టర్ ప్రభాకర్ తెలిపారు. మంగళవారం హనుమకొండ కాళోజీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ వివరాలను వెల్లడించారు. కాళ్ల నరాల్లో రక్తం గడ్డకట్టడం వల్ల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని, అయితే చాలామంది ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తారని డాక్టర్ ప్రభాకర్ చెప్పారు. సరైన సమయంలో చికిత్స అందించకపోతే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ సమస్యకు మైక్రో సర్జరీ పద్ధతిలో చిన్న కోత పెట్టి, నరాల్లో పేరుకుపోయిన రక్తం గడ్డలను తొలగించే చికిత్స యశోద ఆసుపత్రిలో అందుబాటులో ఉందని ఆయన వివరించారు. జూన్ 14న వరంగల్‌లోని రంగయపల్లెకు చెందిన 68 ఏళ్ల చిర్ర సరోజన అనే మహిళకు మెకానికల్ థ్రాంబెక్టమీ చేసి, ఆమెను పూర్తి ఆరోగ్యంగా కాపాడగలిగామని తెలిపారు. ఈ వ్యాధి ముఖ్యంగా నిత్యం కూర్చొని ఉండటం, ధూమపానం, మద్యపానం వంటి అలవాట్ల వల్ల వస్తుందని ఆయన అన్నారు. కాబట్టి క్రమం తప్పకుండా వాకింగ్ చేయడం, సిగరెట్, మద్యపానానికి దూరంగా ఉండటం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా శస్త్రచికిత్స విజయవంతమైన సరోజన మాట్లాడుతూ యశోద ఆసుపత్రిలో చేసిన ఆపరేషన్ తర్వాత తాను ఆరోగ్యంగా ఉన్నానని, తమకు సహకరించిన డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. యశోద ఆసుపత్రి ఇప్పటికే 30కి పైగా ఇలాంటి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసిందని డాక్టర్ ప్రభాకర్ పేర్కొన్నారు.

## ప్రజలకు ప్రయోజనకంగా రామ్ విల్లాస్ ధరలు



**ప్రొద్దుటూరు ఆగస్టు 12:-** ప్రజలకు అందుబాటు ధరల రామ్ విల్లాస్ ఫ్లాట్స్ లభిస్తాయని ఎస్ స్క్వేర్ అధినేత నరసింహ తెలిపారు.సోమవారం ఆయన, రామ్ విల్లాస్, ఐరా ఇన్ ఫ్రా డెవలపర్స్ వారు సంయుక్తంగా ఏర్పాటు చేసిన రామ్ విల్లాస్ ప్రాజెక్టు కు భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం ఎస్ స్క్వేర్ అధినేత నరసింహ మాట్లాడుతూ పొద్దుటూరు ఎర్రగుంట్ల ప్రధాన రహదారిలో, అన్ని రకాల సదుపాయాలతో, మౌలిక సదుపాయాలతో పాటు, 12.5 ఎకరాలలలో అన్ని రకాల లీగల్ సర్వీసులతో, అన్ని బ్యాంకుల లోన్ సదుపాయాలతో 5 సెంట్లలో డబుల్ బెడ్రూం ఫ్లాట్ ను 50 లక్షల ప్రారంభ ధరతో అందిస్తున్నామని వివరించారు. ప్రొద్దుటూరు ు యర్రగుంట్ల రోడ్డుతో పాటు, చాగలమర్రి ు రాయచోటి హైవే కూడా ఈ వెంచర్ కు అతి సమీపంలో వున్నాయని తెలిపారు. ఈ వెంచర్ నందు టెంపుల్ కూడా ఏర్పాటు చేస్తారన్నారు. కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంచర్ పార్ట్నర్స్ వారు, వెంకట్రామిరెడ్డి, బసిరెడ్డి వీర కుమార్ రెడ్డి, బసిరెడ్డి వీర కళ్యాణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం

### - ప్రతిభా కళాశాల చైర్మన్ శివ గంగి రెడ్డి యూత్ ఐకాన్ వినయ్ కుమార్



**రాయచోటి ఆగస్టు 12:-** రాయచోటి పట్టణంలోనీ ప్రతిభ జూనియర్ కళాశాల నందు మంగళవారం ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం వేడుకలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అరమాటి శివగంగి రెడ్డి , డాక్టర్ అబ్దుల్ కలాం యువ కెరటం ట్రస్ట్ డైరెక్టర్ యూత్ ఐకాన్ వినయ్ కుమార్ పాల్గొని ముందుగా స్వామి వివేకానంద చిత్రపటం కి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం శివ గంగిరెడ్డి విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ స్వామి వివేకానంద ను యువత స్ఫూర్తిదాయకంగా తీసుకొని సేవా దృక్పథాన్ని అల మార్చుకోవాలని భారతదేశాన్ని గౌరవించాలని , సాంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ వివేకానంద స్ఫూర్తితో ముందుకెళ్లి అత్యున్నత స్థాయికి వెళ్లాలని సూచించారు. యూత్ ఐకాన్ వినయ్ కుమార్ మాట్లాడుతూ యువత ప్రతి ఒక్కరు సేవ చేయడానికి ముందుకు రావాలి అని దేశ భవిష్యత్తు యువత మీదే ఉందని యువత ప్రతి ఒక్కరు దేశం కోసం సేవ చేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు .

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**రాయచోటి ఆగస్టు 12:-** లైన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో మునగ నాగరాజు ఆర్థిక సహాయంతో రాయచోటి టౌన్ లో గుడిసెలలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు పసుపులేటి శ్యామ్ తెలిపారు. అనంతరం దాత మునగ నాగరాజు మాట్లాడుతూ నా వంతు ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలని ఉద్దేశంతోనే ఈరోజు గుడిసెల్లో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని తెలిపారు రాబోయే రోజుల్లో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో కోశాధికారి లయన్ కె. మనోహర్ రాజు ఉపాధ్యక్షులు లయన్ వి. హరీష్ చంద్ర పాల్గొన్నారు



## ఎన్నికలకు సహరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు: కూటమి నాయకులు



**పులివెందుల ఆగస్టు 12:-** పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికలకు సహరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అంటూ కూటమి నాయకులు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మంత్రి సబితమ్మ కడప పార్లమెంట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి వేముల మండలం టిడిపి నాయకులు పార్థసార రెడ్డి లు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎన్నడూ జరగని విధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన లేకుండా ఎన్నికల జరగడం సంతోషకరమని ప్రజలు స్వచ్ఛందంగా తమ ఓటు వినియోగించుకునేందుకు 30 సంవత్సరాలు పట్టిందన్నారు రాక్షస పాలన చరమగీతం పాడేందుకు ప్రజలు నేడు స్వచ్ఛందంగా ఓట్లు నిర్వహించుకోవడం ఉదాహరణ అని అన్నారు కొన్నిచోట్ల చిన్నచిన్న ఘర్షణలు తప్ప ఎలాంటి ఘర్షణలు లేకుండా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించడం ఎంత సంతోషకరమన్నారు ఆ చిన్న చిన్న గొడవల్లో కూడా మా పార్టీకి చెందిన వాహనాలే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు ధ్వంసం చేయడం జరిగిందన్నారు ఎలాంటి అవార్డుని సంఘటన జరగకుండా రాష్ట్ర పోలీసులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టడం ఎంతో అభినందనీయం అన్నారు పోలీసులు పంచాయతీ వ్యవస్థ,నాయకులు కార్యకర్తలు, అభిమానులు మీడియా అన్ని రంగాల వారు ఈ ప్రశాంత ఎన్నికలకు సహరించినందుకు పేరుపేరునా ధన్యవాదాలు అని తెలిపారు ఎన్నికల ప్రశాంతంగా జరిగాయి విజయం మనదే అంటూ నాయకులు చర్చించడం జరిగింది

## నులిపురుగుల నిర్మూలన ఆల్బెండజోల్ మాత్రలు వాడాలి




**పొద్దుటూరు ఆగస్టు 12:-** సర్వో దయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నేడు పట్టణంలోని వై.వి.ఎస్. గర్ల్స్ హై స్కూల్ నందు బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు. డాక్టర్ బచ్చల పుల్లయ్య గారు మాట్లాడుతూ ప్రతి ఒక్క బాల బాలికలు ఆల్బెండజోల్ మాత్రలు తీసుకొని చదువుపై ఏ కాగ్రతను, నేర్చుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని తెలియజేశారు, వైద్యాధికారిణి నల్లబల్లి. హిమబిందు గారు మాట్లాడుతూ ఈ ఆల్బెండజోల్ మాత్రలు నమిలి మింగడం వలన రక్తహీనతను, పోషకాహార లోకమును, ఆకలి మందగించము, నీరసము, కడుపునొప్పి నీ నివారించటం, వికారము, వాంతులు, బరువు తగ్గడం, జ్ఞాపక శక్తి లేకపోవడం వంటి వ్యాధులను నివారించవచ్చును అని తెలియజేశారు. మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శోభారాణి మాట్లాడుతూ హ్యాండ్ వాష్ గురించి తెలియజేశారు.సిర్డ్ సొసైటీ ప్రెసిడెంట్ ఎం.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకుని అందరూ ఆరోగ్యంగా ఉండి బావి భవిష్యత్తులో మంచి ప్రయోజకులు కావాలని తెలియజేశారు.ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, బాలికలు పాల్గొన్నారు.

## పట్టా స్థలాల్లో అక్రమంగా అడ్డగోలు పైప్ లైన్లు

### ఫిర్యాదుల పరంపరలు పట్టించుకోని అధికారులు

### అధికారులు ఉన్నట్లా? లేనట్లా?!



**ఉరవకొండ ఆగస్టు 12:-** సొంత పట్టాదారు స్థలాల్లో అడ్డగోలుగా అక్రమంగా పైపులైన్లు ఏర్పాటు చేస్తూ గుత్తేదారులు లబ్ధిదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారంటూ బాధితులు గగ్గోలు పెడుతున్నారు. అక్రమ పైపులైను ఏర్పాటు విషయంలో బాధిత లబ్ధిదారులు ఎంపీడీవోను, తాసిల్దార్ దృష్టికి పదేపదే ఫిర్యాదులు, అభ్యంతరాలు తెలిపినప్పటికీ వారు పట్టించుకోవడం లేదంటూ బాధితులు ఏ కరువు పెట్టారు.మండలంలోని ఇంద్రావతి గ్రామానికి చెందిన మహాలక్ష్మి అనే మహిళకు చెందిన స్థలంలో గుత్తేదారు అడ్డగోలుగా పట్టా స్థలాన్ని తవ్వించి పైపులైను ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. తన స్థలంలో పైపులైను ఏర్పాటు చేస్తే ఎలా అంటూ మహిళా గుత్తేదారున్ని ప్రశ్నించింది. ఇదే క్రమంలో ఆమె భర్తతో కలిసి కలిసి రాత మూలక ఫిర్యాదు చేసింది. అయితే అధికారులు స్పందించకపోగా గుత్తేదారులకు కొమ్ముకాస్తున్నారంటూ తూర్పారబట్టారు. భవిష్యత్తులో ఇంటి నిర్మాణం చేస్తే పునాదులు తవ్వాల్సి వస్తోంది. పైపులన్లు పునాది ఏర్పాటుకు పెద్ద అవరోధం ఏర్పడుతుందని గుత్తేదారులు ముందస్తు ఆలోచనలు లేకుండా పైపులు ఏర్పాటు చేస్తున్నారని మహాలక్ష్మి దంపతులు ఆరోపించారు. పైపులైను ఏర్పాటు చర్యలు వేరే మార్గంలో ఏర్పాటు చేయాలని బాధిత లబ్ధిదారులు మహాలక్ష్మి దంపతులు ఆర్డబ్ల్యూఎస్ ఉన్నత శాఖాధికారులను, స్థానిక అధికారులను డిమాండ్ చేశారు.కాగా పట్టాదారుల సొంత స్థలాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా యజమానులకు తెలపకుండా గుత్తేదారు ఏర్పాటు చేస్తున్న పైప్ లైన్ పనులు వేరే చోటకు మార్చాలంటూ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి, జిల్లా కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షులు ఓ ప్రకటనలో ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాము ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# ఓబులవారిపల్లి మండల డిప్యూటీ తాసిల్దారుగా సిద్దేశ్వర రావు



**ఓబులవారిపల్లి ఆగస్టు 12 :-** ఓబులవారిపల్లి మండలం డిప్యూటీ తాసిల్దారుగా సిద్దేశ్వరం బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు వివరాలను గతంలో కలెక్టరేట్ మరియు రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో సీనియర్ డ్యూటీ గా తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టి గత నెల రోజులు క్రితం ఓబులవారిపల్లికి వదిలేయ్యారు ఆయనకు అదనపు బాధ్యతలు పై అధికారులు చెప్పడంతో వాటిని దిగ్విజయంగా పూర్తి చేసి ఓబులవారిపల్లిలో సోమవారం బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు అన్ని విధాల రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించాలని వీఆర్వోలతో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు ముఖ్యంగా ఆయా పంచాయతీలు వీఆర్వోలకు వీఆర్ఏలు అంటే గ్రామ కార్యదర్శులు విధి నిర్వహణలో సహాయ సహకారాలు అందించి వారి చెప్పిన. డ్యూటీలు తప్పనిసరిగా నిర్వర్తించాలని అనేక విధంగా సాకులు చెబుతూ విఆర్వోలకు అందుబాటులో లేని వీఆర్ఏలకు వారి వివరాలు సేకరించి కలెక్టర్కు నివేదికలు పంపుతామని ఆయన సూచించారు విధి నిర్వహణలో అందరూ ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు రైతులు ప్రజల సమస్యలు పరిష్కరించాలని సహ ఉద్యోగులకు హిందూస్థాయి ఉద్యోగులకు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సాయి ఆర్ ఐ మల్లికార్జున విఆర్వోలు మనోహర్ రాజు, శంకరయ్య హరిప్రసాద్ అంబారక్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## చెన్నూరు సింగిల్ విండో ఛైర్మన్‌గా నియామకమైన ముళ్ళ శ్రీనివాసులు రెడ్డిని సన్మానించిన టిడిపి నాయకులు



**చెన్నూరు ఆగస్టు 12:-** చెన్నూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా నియామకమైన ముళ్ళ శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం చెన్నూరు మండలం ఓబులంపల్లి గ్రామంలో తన నివాసంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బీసీ నాయకులు కార్యకర్తలు శాలవా కప్పి ఘనంగా సన్మానించారు. శ్రీనివాసులు రెడ్డిని సన్మానించిన వారిలో తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు అల్లాడు రాజశేఖర్ రెడ్డి. జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యం. యువ నాయకుడు మహేశ్వర్ రెడ్డి. ఐ టి డి పి సమన్వయకర్త యామల మణికంఠ పలువురు సన్మానించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో పనిచేసే ప్రతి నాయకునికి ప్రతి కార్యకర్తకు విలువలు ఉంటాయని వారన్నారు. శ్రీనివాసులు రెడ్డిని చైర్మన్గా ఎంపిక చేసినందుకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు. కమలాపురం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి పుత్త నరసింహారెడ్డి. కమలాపురం శాసనసభ్యుడు. పుత్త కృష్ణ చైతన్య రెడ్డి లకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వై.యస్. జగన్మోహన్ రెడ్డిని కలిసిన గల్ఫ్ ఎన్ఆర్ఐలు



**తాడేపల్లి ఆగస్టు 12:-** కడప వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయములో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్లోబల్ ఎన్ఆర్ఐ కన్వీనర్ ఏ. సాంబశివ రెడ్డి ఆధ్వర్యములో గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ తో కలిసి గల్ఫ్ అడ్వైజర్ నాయని మహేశ్వర్ రెడ్డి, కువైట్ కో కన్వీనర్ మన్నూర్ చంద్రశేఖర్ రెడ్డి, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు పులపుత్తూర్ సురేష్ కుమార్ రెడ్డి, అడ్వైజర్ ఆరవ సుబ్బారెడ్డి మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక పక్క వై.యస్.ఆర్. సిపి ముఖ్య నాయకులు అరెస్టులు జడ్పీటీసీ ఉప ఎన్నికలలో పోలింగ్ సమయములో కూటమి ప్రభుత్వ నాయకుల దౌర్జనలు ఇవన్నీ జరుగుతున్న ప్రశాంతంగా తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరికి చిరు నవ్వుతో పలకరిస్తున్నారు జగనన్న చిరు నవ్వే మాకు కొండంత ధైర్యం అని తెలిపారు. జగనన్న నవ్వుతు దేవుడిని నమ్ముకున్నాడు దేవుని నమ్ముకున్న వారు ఎవరు చెడిపోరు ఈ కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు తాత్కలిమే చంద్రబాబు చెప్పిన మోసాపూరిత వాగ్దానాలు నమ్మి ప్రజలుమోసాపోయారు వాళ్ళు రాజకీయ కక్షలతో మా నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి రాక్షసానందం పొందుతున్నారు దేవుడున్నాడు తప్పక జగనన్న కు మంచే జరుగుతుంది అన్నారు

## హెచ్‌డిసి భూములు సమగ్ర విచారణ జరిపి అర్హుల భూములు అర్హులకు అందేలా చూడాలని సబ్ కలెక్టర్‌ను కోరిన బాధిత రైతులు



**ఓబులవారిపల్లి 12 :-** ఓబులవారిపల్లి మండలం చెన్నవరంపాడు పంచాయతీలోని హెచ్ డి సి భూములు సంబంధించిన 27 52 సర్వే నెంబర్లు 5 లెటర్ లో పని ఎకరాలు భూమిని గతంలో రాచూరి. సుబ్బరామయ్య పేరుపై అట్టా ఇచ్చారని ఆ భూమిని కొందరు ఆక్రమించి అన్యాక్రాంతం చేస్తున్నారని సబ్ కలెక్టర్ అందించారు అంతేకాకుండా ఒళ్ళుమార్లు రెవెన్యూ అధికారులకు అర్జీలు రూపంలో తెలిపిన పట్టీ . పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు చదవచ్చు మా భూమిని మాకు అందేలా సర్వే చేయించి భూమి హద్దులు చూపించాలని బాధిత రైతులు కోరుతున్నారు అంతేకాకుండా ఈ గ్రామంలో నందు పదుల సంఖ్యలో భూమిలో ఆక్రమించి అనుభవిస్తూ పలువురికి చేస్తున్నారని అభియోగాలు ఆరోపణలు వినిపిస్తున్నాయి కార్లు అర్హులను గుర్తించి వారి భూములు వారికి అప్పజెప్పాలని బాధ్యత రైతుల కోరుతున్నారు

# మౌలిక వసతులు కల్పనే ధ్యేయం: ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి ఆగస్టు 12:-** కొండాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తిలలో ఏడు కోట్ల ఇరవై ఏడు లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులకు పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ , కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ , శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి శంకుస్థాపన చేశారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజా రాజేశ్వరి నగర్, కొల్లా లగ్జారియా విల్లాస్ దగ్గర 50 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం, రాజా రాజేశ్వరి నగర్, బాబాయ్ హొటల్ వెనుక రోడ్డులో 45 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం, రాజా రాజేశ్వరి నగర్, ఓయూ కాలనీ లో 70 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణం, రాజా రాజేశ్వరి నగర్ సంతోష్ దాబా వెనుక వీధిలో 20 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణం, రాజా రాజేశ్వరి నగర్ పార్క్ అవెన్యూ దగ్గర 40 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణం, హనీఫ్ కాలనీలో 65 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణం, ప్రేమ్ నగర్ ఏ బ్లాకు 9, 10, 11 వ వీధులలో 80 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణం, ప్రేమ్ నగర్ బీ బ్లాకు 40 ఫీట్ల రోడ్డులో 72 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణం, సిద్దక్ నగర్ గవర్నమెంట్ స్కూల్ ఎదురుగా 30 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం, గచ్చిబౌలి ఏంపిపి స్కూల్ భవన నిర్మాణం కొరకు 2 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతోనూ, సాయి నగర్ దర్గాలో 20 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణం, మాదాపూర్ దుర్గం చెర్వు దగ్గరలో ఎన్సీసీ బిల్డింగ్ పక్కన 35 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపనలో పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ , కార్పొరేటర్లు హమీద్ పటేల్ , రాగం నాగేందర్ యాదవ్ , సీనియర్ నాయకులు రాములు గౌడ్, షేక్ చాంద్ పాషా, కరీం లాలా, ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, యాదయ్య, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ శిక్షణ"పై ప్రసంగం: చంద్ర శేఖర్ గొల్లపూడి



**కడప ఆగస్టు 12:-** కడప నగరం లోని కె ఎస్ ఆర్ ఎం ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థుల కోసం ఇండక్షన్ ప్రోగ్రామ్లో భాగంగా, ఆగస్టు 12, 2025న ఎస్ జె బ్లాక్ సెమినార్ హాల్లో "కార్పొరేట్ శిక్షణ"పై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అనుభవజ్ఞులైన కార్పొరేట్ శిక్షకుడు మరియు వృత్తిపరమైన అభివృద్ధి మరియు కార్పొరేట్ రంగంలో సంవత్సరాల అనుభవం ఉన్న పరిశ్రమ నిపుణుడు చంద్ర శేఖర్ గొల్లపూడి ప్రసంగించారు. దాదాపు 250 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సెషన్ యొక్క లక్ష్యం ఫ్రెషర్లకు కార్పొరేట్ ప్రపంచం యొక్క అంచనాలపై అవగాహన అందించడం మరియు విద్యా అభ్యాసం మరియు వృత్తిపరమైన అవసరాల మధ్య అంతరాన్ని తగ్గించడంలో వారికి సహాయపడటం. కమ్యూనికేషన్ నైపుణ్యాలు, పని నీతి, సమయ నిర్వహణ మరియు నిరంతర అభ్యాసం యొక్క ప్రాముఖ్యతపై విలువైన దృక్పథాలను గొల్లపూడి విద్యార్థులకు తెలిపారు. ఈ ప్రసంగం సంభాషణల రూపం లో మరియు ప్రశ్నోత్తరాల ద్వారా ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం నుండే వారి కెరీర్లను ఎలా రూపొందించుకోవాలో మొదలగు అంశాలపై విద్యార్థులకు మంచి ప్రేరణను, సమాచారం అందించింది. ఈ సెషన్ ప్రశ్నోత్తరాల రౌండ్తో ముగిసింది, దీనిలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని భవిష్యత్ పరిశ్రమ సవాళ్లకు తమను తాము ఎలా సిద్ధం చేసుకోవాలో ఆచరణాత్మక మార్గదర్శకత్వం పొందారు. హెచ్ అండ్ ఎస్ విభాగం హెచ్ఓడీ డాక్టర్ వి. రామ చంద్రారెడ్డి, ఇండక్షన్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు డాక్టర్ టి. రమేష్ బాబు,ఎం. మేరీ జాస్మిన్ మరియు అధ్యాపకులు హాజరై, చంద్రశేఖర్ గొల్లపూడి ప్రసంగానికి అభినందనలు తెలిపారు. ఈ సెషన్ను ఫస్ట్ ఇయర్ బి.టెక్ ఇండక్షన్ ప్రోగ్రామ్ కమిటీ సమన్వయం చేసింది మరియు హాజరైన వారందరి నుండి మంచి ఆదరణ లభించింది. ఈ ప్రసంగం విద్యార్థులకు తమ కళాశాల జీవితం ప్రారంభం నుండే వారి విద్యా ప్రయాణాన్ని వృత్తిపరమైన ఆకాంక్షలతో సమలేఖనం చేసుకోవడంలో సహాయపడటంలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది.


# నులిపురుగుల వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి




**ప్రొద్దుటూరు ఆగస్టు 12:-** నులిపురుగులు వల్ల పిల్లలకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గీత తెలిపారు. మున్సిపల్ హైస్కూల్,రామేశ్వరం మరియు అంగన్వాడీ కేంద్రం బొల్లవరం నందు జాతీయ నులిపురుగుల దినం సందర్భంగా నులిపురుగుల నిర్మూలన గురించి అవగాహన కల్పించి ఆల్బండజోల్ యంత్రలు వేస్తున్న ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా గీత, వారు మాట్లాడుతూ నులిపురుగుల నిర్మూలన కోసం ప్రతి అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ మరియు ప్రైవేట్ స్కూల్స్,కాలేజీ ల నందు వున్న 1 నుండి 19 సంవత్సరంల వరకు పిల్లలందరికి ఆల్బండజోల్ యంత్రలు వేస్తారని, ఈ యంత్రలు వేసుకోవటం వలన నులిపురుగుల రాకుండా చేస్తాయని, నులిపురుగులు సోకిన పిల్లలు, కిషోర బాలలు వివిధ ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారని అవేంటంటే రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, ,వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం మొదలగునవని, నులిపురుగుల సంక్రమణను తగ్గించడానికి ఎప్పుడు శుభ్రమైన నీటిని త్రాగలని, గోళ్ళను శుభ్రంగా వుంచుకోవాలని, ఆహారన్ని ఎప్పుడు కప్పి వుంచాలని, కూరగాయలు,పళ్ళను శుభ్రమైన నీటితో కడగాలని, పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని, బయట తిరిగేటప్పుడు చెప్పులు ధరించాలని, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకూడదని, ఎల్లప్పుడూ మరుగుదొడ్డి వాడాలని, ఏదైనా తినకముందు మరియు తిన్న తర్వాత, మరుగుదొడ్డి వాడిన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవడం ద్వారా నివారించవచ్చునని, మనపరిసరాలలో నులిపురుగుల వ్యాప్తిని తగ్గించడం ద్వారా సమాజానికి ప్రయోజనం చేకూర్చాలంటే అందరు పిల్లలు డీ వార్మింగ్ చేయడం తప్పనిసరి అని, కొంతమంది పిల్లలలో చాలకాలం నుండి నులిపురుగులు వున్నా లక్షణాలు బయటకు కనిపించకపోవచ్చునని దాని వలన పిల్లల ఆరోగ్యం దెబ్బతింటుంది కావున తల్లిదండ్రులందరు తమ పిల్లలకు ఈ ఆల్బండజోల్ మాత్రలు వేయించి ఆరోగ్యంగా వుండేలా చెయ్యాలని తెలిపారు. వైద్యాధికారులు డా మౌనిక, డా హిమబిందు, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, శోభారాణి, సి ఓ సుబ్బారెడ్డి ఏ యన్ యం, ఆశ మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీరు తరిగేనిధి. పదులపరచటం మన విధి

- మంచి నీటిని వృధా చేయవద్దని ఆర్డబ్ల్యూఎస్ శాఖ మేలు కొలుపు కరపత్ర ప్రచారం.



**ఉరవకొండ ఆగస్టు 12:-** ఉరవకొండ పట్టణంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం. గ్రామపంచాయతీ సిబ్బంది వారు గ్రామపంచాయతీ సిబ్బంది వారు మంచినీటి వృధాను అరికట్టాలని కోరుతూ మంగళవారం ఇంటింటి కి మేలుకొలుపు కరపత్రాలు పంపిణీ చేస్తూ అవగాహన కల్పించారు. నీటిని పదిల పరచటం ప్రజల విధి అని కరపత్రాల ద్వారా మేలుకొలుపు సాగించారు. ఒక నీటి బొట్టు ఒడిసి పడితే ఒదిగి పోతానంది. విడిచి పెడితే వినాశనమే అంది. అందుకే తాగు నీటిని వృధా చేయకుండా చర్యలను చేపట్టాలని కరపత్రం ద్వారా జాగృతి పరిచారు. పట్టణంలో కొందరు తాగినీటిని తమ వాహనాల శుభ్రం చేసుకోటానికి మరికొందరు ఇంటి ముందున్న రోడ్లను శుభ్రపరచడానికి వినియోగిస్తూ దుర్వినియోగ పరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మరికొందరు నూతన భవన నిర్మాణాలకు, క్యూరింగ్ కోసం మంచి - నీటిని వినియోగిస్తూ దుర్వినియోగం చేస్తున్నారని కరపత్రంలో పేర్కొన్నారు. ఇది ఇలా ఉంటే పశువులను, బర్రెలను సైతం శుభ్రం చేయటానికి మంచినీటిని వాడుకొని వృధా చేయటం జరుగుతుందని మండిపడ్డారు. మంచినీటిని వృధా చేయకుండా పొదుపు చర్యలు పాటించాలని పిలుపునిచ్చారు. గత తప్పిదాలను పాఠాలుగా, గుణపాఠాలుగా నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. 20- 30 రోజులకొకమారు నీటిని విడుదల చేసిన సంగతులు నెమరు వేసుకోవాలన్నారు. కుళాయిలకు బిరుడాలు బిగించుకొని నీటిని పొదుపుగా వాడుకోవాలని నీరు తరిగే నిధి అని దానిని పదిల పరచుకోవటాల్సిన విధి ప్రతి ఒక్కరిది అని పేర్కొన్నారు. నీటి కొళాయిలకు నీటి మోటర్లు బిగిస్తే రూ ఏడాదికి రూ 10000/లు చెల్లించాల్సిన అవసరం వస్తుందని, అందుకే వృథా నీటి నివారణ చర్యలు ఇప్పుడు చేపట్టాల్సిన ఆవశ్యకత ప్రజలకు ఉందని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు విడుదల చేసిన మేలుకొలుపు కరపత్రంలో పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు



**చెన్నూరు, ఆగస్టు 12: –** కడప కర్నూల్ జాతీయ రహదారిలో చెన్నూరు మండలం ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద మంగళవారం మధ్యాహ్నం ఒక ద్విచక్ర వాహనాన్ని మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఉప్పరపల్లి కేశవ 40 సంవత్స రాలు అనే వ్యక్తి ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. గాయ పడిన వ్యక్తిని స్థానికులు 108 ద్వారా కడప రిమ్స్ కు తరలిం చారు. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కేశవ చెన్నూర్ నుంచి తన ద్విచక్ర వాహనంలో ఉప్పరపల్లి వెళ్లేందుకు క్రాస్ అవుతుండగా కడప వైపు నుంచి వేగంగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో కేశవ తీవ్రంగా గాయపడ్డాడు. రోడ్డు ప్రమాదం సంఘటనపై చెన్నూరు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

## ఓటు హక్కు కల్పించండి



**పులివెందుల ఆగస్టు 12:–** జడ్పిటిసి ఉప ఎన్నికల సంబంధించి అచ్చువెల్లి, ఎర్రిపల్లె, కనంపల్లి మరియు ఇతర గ్రామస్తులు తమకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కల్పించాలని ఎన్నికల అధికారికి వినతి పత్రం అందించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి ఏ ఆర్ ఓ కృష్ణమూర్తి కలిసి ఎన్నికల్లో తమను ఓటు వేయకుండా టీడీపీ నాయకులు, పోలీసులు అడ్డుకొని మా ఓటు వారే వేశారని మాకు ఓటు హక్కు కల్పించాలని వినత పత్రంలో పేర్కొన్నారు. తిరిగి రీపోలింగ్ జరపాలని కోరారు. అలాగే ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని కలిసి ఇతర మండలాల నాయకులు వచ్చి దొంగ ఓట్లు వేశారని తమగోడును విన్నవించుకున్నారు. దానికి రుజువు గా వారి చేతి వెళ్లకు ఇంకు కూడా లేదని వారి చేతి వేళ్ళని ఎంపీ కి చూపించడం జరిగింది.

## 76.43 శాతం పోలింగ్

### ఎన్నికల తరలిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ , డిఐజి



**పులివెందుల ఆగస్టు 12:–** పులివెందుల ఉప ఎన్నికల్లో 76.43 శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటపతి తెలిపారు. ఎన్నికల సరళి ని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, కర్నూల్ డిఐజి కోయా ప్రవీణ్ పరిశీలించారు. మొత్తం ఓట్లు 10601 ఓట్లకు గాను 8103 ఓట్లు పోల్ అయ్యాయి. ఇందులో 449 మంది పురుషులు 3684 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. బ్యాలెట్ బాక్స్ లను ప్రత్యేక వాహనాల ద్వారా పోలీస్ బందోబస్తుతో కడపకు తరలించారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

### - కౌతాళం, పెద్ద తుంబలం, ఈస్వి పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన ఎస్పీ

**ఆదోని, ఎమ్మిగనూరు, కర్నూలు ఆగస్టు 12:–** శాంతి భద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణ కు చర్యలు తీసుకోవాలి అని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. మంగళవారం ఆయన ఇస్వి, పెద్ద తుంబలం, కౌతాళం పోలీసు స్టేషన్‌లను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.పోలీస్ స్టేషన్లోవి జిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలని,ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణ కు చర్యలు చేపట్టాలన్నారు. స్టేషన్లో రికార్డులను పరిశీలించారు. స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి సూచన లు అందజేశారు.జిల్లా ఎస్పీతో పాటు ఆదోని డిఎస్పీ హేమలత, ఆదోని రూరల్ సిఐ నల్లప్ప , పోలీసు సిబ్బంది ఉన్నారు.



## బెళుగుప్పలో బిజెపి నాయకులు విజయవంతంగా హర్ ఘర్ తిరంగా ...



**ఉరవకొండ ఆగస్టు 12:–** బిజెపి నాయకులు బెళుగుప్ప మండలంలో మంగళవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం చేపట్టారు ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆగస్టు 13, 14, 15 తేదీలలో ప్రతి ఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ సమగ్రతను, గౌరవాన్ని కాపాడాలని, స్వాతంత్ర్య వేడుకల్లో భాగస్వాములు కావాలని కోరుతూ బిజెపి నేతలు పెద్ద ఎత్తున ర్యాలీ ర్యాలీ నిర్వహించారు.బెళుగుప్ప ఇంచార్జ్ దగ్గుపాటి సౌభాగ్య,సందిరెడ్డి నారాయణ స్వామి దగ్గుపాటి శ్రీరాములు ముఖ్య అతిథులుగా పాల్గొని దిశా నిర్దేశం చేశారు.జెట్టి గోపాల్ బెళుగుప్ప మాజీ అధ్యక్షులు వన్నూరుస్వామి సుంకన్న కోనంకి ఏరిస్వామి మనోహర్ , రామలింగ సుబ్రహ్మణ్యం రామాంజనేయులు సుధీర్ , శేఖర్ తిప్పయ్య , అభిరామ్ రవినాయక్ బెళుగుప్ప మండల తాసిల్దార్ ఎంపీడీవో , పంచాయతీ రాజ్ సెక్రటరీ శ్రీ విద్యానికేతన్ పాఠశాల, సన్ రైజ్ పాఠశాల, గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులుమండల పురప్రముఖులు పాల్గొన్నారు. దేశం కోసం ప్రాణా లొడ్డిన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. వారి త్యాగఫలమే నేటి స్వాతంత్ర దినోత్సవము అని నాయకులు తెలిపారు. ప్రతి ఒక్కరిలో నా దేశభక్తి భావనలు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి పైన జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తి చాటుకోవాలని సౌభాగ్య శ్రీరామ్ పిలుపునిచ్చారు.

## పులివెందులలో తీవ్ర ఉద్రిక్తత

### ● ఎం.పి వై.ఎస్ అవినాష్ రెడ్డి , ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి అరెస్ట్ చేసి కడపకు తరలింపు



**పులివెందుల ఆగస్టు 12:–** జడ్.పి.టి.సి ఉప ఎన్నికల పోలింగ్ తీవ్ర ఉద్రిక్తతల మధ్య కొనసాగింది. ఈ ఎన్నికను తెలుగుదేశం, వై.ఎస్.ఆర్.సి.పి లు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. దీంతో పులివెందుల జడ్.పి.టి.సి ఎన్నిక టెన్షన్...టెన్షన్ గా మారింది. మంగళవారం ఉదయం తెల్లవారుజామున కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డిని, టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని పోలీస్ లు అరెస్టు చేసి కడపకు తరలించారు. తర్వాత వారు మధ్యాహ్నం కల్లా పోలీసులు కన్ను కప్పి పులివెందులకు చేరుకున్నారు. పులివెందులకు వచ్చిన ఎంపీ అవినాష్ రెడ్డిని వైసిపి పార్టీ కార్యాలయానికి కర్నూల్ డిఐజి కోయ ప్రవీణ్, ఎస్పీ అశోక్ కుమార్ భారీ పోలీసు బలగాలతో చేరుకొని ఎంపీని పోలీస్ స్టేషన్ వచ్చి సంతకం పెట్టాలని కోరారు. **ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి :– డీఐజీ కోయా ప్రవీణ్** ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాలు పరిశీలించడం జరిగిందని ఎక్కడ ఎటువంటి సంఘటన జరగకుండా ఎన్నికలు నిర్వహించామన్నారు. కనంపల్లెలో 20 మంది మహిళలను దగ్గరుండి ఓటు వేయడానికి పంపించడం జరిగిందన్నారు. రిగ్గింగ్ జరిగినట్లు ఆధారాలు ఇస్తే చర్యలు తీసుకుంటామన్నారు. **ఎక్స్ ట్రాలు చేస్తే కాల్చి పడేస్తా :–** పులివెందుల డి.ఎస్పీ మురళీ నాయక్ ఎక్స్ ట్రాలు చేస్తే కాల్చి పడేస్తానంటూ వై.ఎస్.ఆర్.సి.పి కార్యకర్తలకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. పోలీసులు ఎం.పి వై.ఎస్ అవినాష్ రెడ్డిని ఉదయం హౌస్ అరెస్టు చేసిన తర్వాత ఆయన పులివెందులకు చేరుకొని తన కార్యాలయంలో వున్న విషయాన్ని తెలుసుకుని కర్నూలు రేంజ్ డి.ఐ.జి కోయ ప్రవీణ్ అవినాష్ రెడ్డిని కలిశారు. భద్రతా కారణాల దృష్ట్యా వై.సి.పి కార్యకర్తలను ఆఫీసు ఖాళీ చేయాలంటూ డి.ఐ.జి ఆదేశించారు. దీంతో అగ్రహం వ్యక్తం చేసిన కార్యకర్తలు పోలీసులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అక్కడే వున్న పులివెందుల డి.ఎస్పీ మురళి నాయక్ వై.సి.పి కార్యకర్తల పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు వై.సి.పి కార్యకర్తలైతే తనది ఖాకీ యూనిఫామ్ అని, ఎక్స్ ట్రాలు చేస్తే కాల్చి పడేస్తానంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు.

## జెడ్పిటిసి స్థానాలు టిడిపివే.. సీఎంకు కానుకగా ఇస్తాం

### ● రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**కడప ఆగష్టు 12:–** ఉమ్మడి కడప జిల్లాలో నిర్వహించిన రెండు జడ్పిటిసి స్థానాలను టిడిపి కైవసం చేసుకుంటుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం హోటల్ మానస ఇన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల ఇన్చార్జిగా తనను నియమించారని పేర్కొన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని తాము ప్రజలను కోరామని తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో భద్రాచలం తెలంగాణకు వెళితే, ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. రెండు జెడ్పిటిసి స్థానాలు గెలిచి సీఎంకు కానుకగా ఇస్తామని పేర్కొన్నారు. కొన్ని మీడియా ఛానళ్లలో మంత్రి రౌడీయిజం చేస్తున్నాడని ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. టిడిపి కార్యకర్తకు ఆపద వస్తే పార్టీ తరపున తాము ఆదుకుంటామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం ఉంది కాబట్టే వైసిపి అభ్యర్థులు నామినేషన్ వేశారని గుర్తుపెట్టుకోవాలన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో మూడు కోట్లకు పైగా ఓటు హక్కు ఉన్న స్థానాలను ప్రత్యర్థులను భయపెట్టి ఏకగ్రీవం చేశారని, ప్రస్తుతం 35 వేల ఓట్లు ఉన్న స్థానానికి మాత్రమే ఇక్కడ ఎన్నికలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఎవరి హయాంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారో దీనిని బట్టి స్పష్టమవుతుందని తెలిపారు. అభ్యర్థులను కనీసం నామినేషన్ కూడా వేయించలేదని చెప్పారు. ప్రేమ, అనురాగాలతో ఓటు అడిగాము తప్ప, ఎక్కడ రాజి, లాలూచీ తాము పడలేదని పేర్కొన్నారు. టిడిపి ఏజెంట్ల పై వైసీపీ మూకలు రౌడీయిజం, దుర్భాషలాడడం చేశారని తెలిపారు. పెన్నవర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వెళితే వైసిపి మూకలు బెదిరించాలని చెప్పారు. ఎమ్మెల్యే ఆర్కే పార్టీ అమర్నాథ్ రెడ్డి మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఇక్కడ ఏం పని అనడం హాస్యాస్పదమన్నారు. దేశంలో ఎక్కడికైనా పోయే హక్కు భారత పౌరుడిగా తనకు ఉందని గుర్తుంచుకోవాలన్నారు. ఎన్నికలు చూడని గ్రామాలు ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నాయని పేర్కొన్నారు. విజయం సాధించడం తథ్యమని తెలిపారు. ఈ ఎన్నికల్లో రాజకీయాలు కొత్త పుంతలు తొక్కయని ఇళ్ల వద్దకు పోయి బెదిరించాలని, ఏజెంట్లుగా కూర్చోకుండా భయపెట్టారని చెప్పారు. 14 నెలలలో జగన్మోహన్ రెడ్డి చేసింది శూన్యమని పేర్కొన్నారు. 420, 840 వాళ్ళ వద్దకు వెళ్లి పరామర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎక్కడ ఎన్నికలు జరిగినా టిడిపి విజయం సాధ్యమని తెలిపారు.

## వజ్రకరూరులో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



**ఉరవకొండ ఆగస్టు 12:–** వజ్రకరూరు మండల కేంద్రంలోని స్థానిక కాటా వెంకటప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు శ్రీమతి స్వర్ణలత, కేటి రంగ ప్రసాద్, అధ్యక్షతన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఏడాది వయస్సు నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ 400 ఎం జి మాత్రలు పిల్లలచే మింగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల వైద్యాధికారి డాక్టర్ తేజస్వి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ నులిపురుగులను సమూలంగా నిర్మూలించేందుకు కృషి చేద్దామని నులిపురుగుల మూలంగా బడి పిల్లలు అనేక రుగ్మతల బారిన పడి వీటి వల్ల శారీరిక మానసిక ఎదుగుదలను కోల్పోతారని వారు తెలిపారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రతి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు అంగన్వాడి కేంద్రాల్లో బడి పిల్లలకు ఆల్బెండజోల్ 400ఎం జి మాత్రలు వేశారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు రక్తహీనతకు కారణమయ్యేప్పులు రకాల పరా అన్న జీవుల వ్యాప్తి గురించి విద్యార్థులకు తెలియజేశారు ఆరుబయట మలవిసర్జన చేయరాదని వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగాన్ని అలవాటుగా చేసుకోవాలని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చాబాల సర్పంచ్ జగదీష్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత బెంజిమెన్, భారత సేవారత్న జాతీయ అవార్డు గ్రహీత, అంతర్జాతీయ సేవా భారత్ అవార్డు గ్రహీత ఎంపీ మల్లికార్జున, సిహెచ్ఓ లక్ష్మీదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, ఎం పి హెచ్ ఈ ఓ గురు ప్రసాద్, సూపర్వైజర్ నాగ శంకర్, సుశీలమ్మ, హెల్త్ అసిస్టెంట్లు నాగరాజు, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల దగ్గర స్లిప్పులు లాక్కొని టిడిపి గుండాలే ఓట్లు వేశారు

### ● ఇవి చెత్త ఎన్నికలు ● డీఐజీ, ఎస్పీలు టిడిపి కార్యకర్తలు

### ● ఎన్నికల తీరుపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం: ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



**పులివెందుల 12:–** ఉప ఎన్నికల్లో ఓటర్ల దగ్గర స్లిప్పులు లాక్కొని టిడిపి గుండాలే ఓట్లు వేశారని, ఇవి చెత్త ఎన్నికలు అని, డీఐజీ ప్రవీణ్, ఎస్పీ అశోక్ కుమార్ టిడిపి కార్యకర్తలుగా వ్యవహరించాలని, ఎన్నికల జరిగిన విధానంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని కడప పార్లమెంటు సభ్యుడు ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పులివెందుల పట్టణ పోలీస్ స్టేషన్ కు రావాలని డీఐజీ తన కార్యాలయానికి వచ్చి కోరడం జరిగిందని ఆయన కోరిన విధంగా పోలీస్ స్టేషన్ కు వస్తే ఒక లేఖలో సంతకం పెట్టమని అడిగారన్నారు. ఆ లేఖలో పోలీసులు ఎన్నో అసత్యాలు రాయడం జరిగిందని సంతకం పెట్టడానికి నిరాకరించానన్నారు. ఉదయం తెల్లవారుజామున ఎంపీ అని చూడకుండా తీర్చుకుంటూ పోలీసులు తీసుకువెళ్లిన తీరు చూస్తే ఇది ప్రజాస్వామ్యమేనా అన్న సందేశం కలుగుతుందన్నారు. 15 బూతుల్లో పోలింగ్ ప్రశాంతంగా రిగ్గింగ్ చేసుకోవడం జరిగిందన్నారు. కణం పల్లె లో ఓటర్లు కాళ్లు పట్టుకున్న ఓటు వేయలేదు అన్నారు. అలాగే అచ్చువెల్లి, ఎర్రిపల్లి గ్రామాలలో ఏజెంట్ ను ఈడ్చడం జరిగిందన్నారు. ఒక్క పోలింగ్ కేంద్రంలో కూడా ఏజెంట్ లేకుండా చేసుకొని ఓట్లు వేసుకున్నారు. గ్రామాలలో ఎవరిని కూడా ఓటు వేయకుండా వాళ్లే క్యూలో నిలబడి ఓటు వేసుకున్నారు. ఎంతోమంది మహిళలు పార్టీ కార్యాలను వచ్చి ఓట్లు వేయలేదని చెప్పడం జరిగిందన్నారు.

## ప్రస్తుత పరిస్థితుల్లో మాజీ డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు

### ● జరుపుకోవడం బాధాకరం

**కడప ఆగస్టు 12:–** మాజీ ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాష జన్మదిన వేడుకలు ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో నిర్వహించుకోవాల్సిన రావడం బాధాకరమని వైసీపీ నేతలు తెలిపారు.కడప నగరంలోని వైసీపీ నేత గుంటి నాగేంద్ర స్వగృహంలో అంజద్‌బాష జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి తమ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తె లియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటమి తప్పదని గ్రహించేకూటమి నేతలు ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తూ తమ అభ్యర్థిని కూడా ఓటు వేసేందుకు రానీయలేదన్నారు. ఓటర్లు తమ ఓటు వేసేందుకు పోలీసుల కాళు పట్టుకునే పరిస్థితి తలెత్తిందన్నారు. తమ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పట్ల పోలీసుల తీరు దారుణమని, ఆయన అరెస్టును ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ కూటమి నేతల వ్యవహారశైలిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీసు వ్యవస్థ ప్రజలు శాంతియుతంగా ఓట్లు వేసుకునేలా చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. ఏదిఏమైనా ప్రజలు వైఎస్సార్‌సీపీకి అండగా ఉంటారని, వైఎస్‌జగన్ బాటలోనే వైఎస్సార్‌సీపీ శ్రేణులు పయనించగలవని తెలిపారు.ప్రభుత్వ చర్యలను తిప్పిగొట్టే సమయం వస్తుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఉమేర్, త్యాగరాజు, జమీల్, పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# నిజాయితీకి బహు మానం... బదిలీ

**అక్కడ ఏమి జరిగినా చూస్తూ ఉండాలి**

**పొరపాట్లు జరిగిన నోరు మెదపరాదు**

**ప్రశ్నిస్తే చర్యలు తప్పవు**

**ఓబులవారిపల్లి ఆగస్టు 12:-** నేటి సమాజంలో యదార్థ వాది లోక విరోధి అన్న పదాలకు నిలువెత్తు నిదర్శనంగా ప్రస్తుతం ప్రశ్నించే వారికి శత్రువులు అధికంగా ఉంటారన్నది వాస్తవమని తెలుస్తోంది నిజాయితీకి బహుమానం బదిలీ. అక్కడ ఏమి జరిగినా చూస్తూ ఉండాలి. పొరపాటు జరిగిన నోరు మెదప, తారుమారు తకరాదులైన. కిమ్ అనకుండా ఉండాలి ఒకవేళ, ప్రశ్నిస్తే బదిలీయే బహుమానం. ఇది ఎక్కడో కాదు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట శాఖలో పరిపాటి రివాజీగా మారింది. ఎందరో నిజాయితీపరులు అధికా రులు సిబ్బందికి స్థానచలనం తప్పలేదు తాజాగా. గ్రేడులు తారుమారు తెరపైకి వచ్చింది. ఇందులోనూ షరా మామూలే ఏ బి సి డి గ్రేడ్లు తిరకాసులను ఎత్తి చూపించినందుకు. స్థానభ్రంశం చేశారు గనులు మేటుగా మార్చేశారు. గ్రేడులు. పొరపాట్లు ఇక చూడలేరు అక్రమార్కులకు అడ్డు అదుపు ఉండదు. దర్జాగా దోచుకోవచ్చు సమస్త ఖజానాకు నష్టం వాటిల్లుతున్న విధానం ఇది, బ్లాస్టింగ్ సీఎండి కోట్ల రూపాయలు విలువచేసే ఖనిజ ం






గతంలో కూడా పక్కదారి పట్టినప్పటికీ తూతూ మంత్రంగా ఏపీఎండిసి అధికారులు ప్రత్యేక కమిటీ వేశారు తప్ప కొనన్నుతువి ఎలికిని పట్టినట్లు ముగ్గురాయి మాత్రం రికవరీ కాకుండా పెద్ద తిమింగలాలను వదిలేసి చిన్న చేపలు అంటే చిరు ఉద్యోగులపై వేటువేసి 14 మందిని ఒక సీపీఓ సస్పెండ్ చేసింది అందరికీ తెలిసిందే కానీ ముగ్గురాయి గనిలో అంతుపట్టలేని అవినీతి జరుగుతున్నప్పటికీ అది వెలుగులేఖ రావడంలేదని తెలుస్తోంది ఏ గ్రేడ్ క నిజం 4.20, బి గ్రేడ్ ఖనిజం 1.0 నుండి 1.8 వరకు సిఎన్డి కనీసం 3.8 నుండి 0.9 వరకు వస్తుందని కానీ అక్కడ బి గ్రేడ్ గా నమోదైన ఒక నిజం 1.2 వరకు ఉండవచ్చునని అంచనా వేశారు.ఏపీఎండిసి అధికారులు మరియు జియాలజీ అధికారులు ఆ ఖనిజాన్ని 0.7 శవనగా గుర్తించారని తెలుస్తోంది ఏది ఏమైనా జియాలజీ అధికారులు మాయాజాలం. చేశారని ఆరోపణలు లేకపోలేదు ఈ గ్రేడులు మార్పి డిపై సిపిఓ గోపినాదుని వివరణ కోరగా బ్లాస్టింగ్ గనిలో జరిగినప్పుడు సీఎండి గ్రేడులు బ్లాస్టింగ్ వేరు చేసేటప్పుడు యంత్రాలతో వేరు చేసినప్పుడు రెండు మూడు బకెట్లు బి గ్రేడ్ కనిజం చేయండిలో కలిసి ఉండవచ్చునని వాటిని మార్చేటప్పుడు గ్రావిటీ స్పెసిఫిక్ గ్రావిటీ తనిఖీలు నిర్వహించిన తర్వాతే ఆయా గ్రేడులు స్టాక్ పాయింట్లకు సరఫరా చేస్తామని అన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే బయ్యర్లకు ట్రక్కులు ద్వారా పంపిణీ చేస్తామన్నారు జియాలజీ అధికారులు తనిఖీలు నిర్వహించినప్పుడు సిఎండి గ్రావిటీ 0.7 తనిఖీలు తేలిందని ఆయన వివరించారు అక్కడ అని వారి కారణాలవల్ల అక్కడ పనిచేసే అధికారులు మైన్స్ మేటుగా బదిలీ చేయడం జరిగింది అని ఆయన తెలిపారు

# పులివెందులలో ప్రశాంతంగా జడ్పిటిసి ఉప ఎన్నిక పోలింగ్



**● ఎంపీ ,ఎమ్మెల్సీ ,అరెస్టు చేసిన పోలీసులు ● ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించాం జిల్లా కలెక్టర్**





**పులివెందుల ఆగస్టు 12:-** పులివెందుల మండలంలో జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికలు చెదురుముదురు ఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. మండలంలోని కణంపల్లి కొత్తపల్లి ,నల్లపురెడ్డిపల్లి ,ఎర్రబల్లి ,నల్లగొండ వారి పల్లి, తుమ్మలపల్లి, అచ్చవెల్లి ,ఏరిపల్లి తదితర గ్రామాలలో 15 బూతులను ఎన్నికల సంఘం ఏర్పాటు చేయగా 10601 ఓట్లతో ఈ పోలింగ్ ను నిర్వహించారు. అటు తెలుగుదేశం ఇటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎన్నికలలో ప్రచారాన్ని నిర్వహించి ప్రజలను తమ ఓటు హక్కును వినియోగించుకుని తమను గెలిపించవలసిందిగా అభ్యర్థించారు. ఉదయం 8 గంటల నుంచి ఈ గ్రామాలలో ప్రజలు వారి వారి ఓటు హక్కును సద్విని యోగపరచుకొన్నారు. అయితే తెల్లవారుజామున ఎంపీ అవినాష్ రెడ్డిని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి లను పోలీసులు అరెస్టు చేశారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించాలన్న ఉద్దేశంతోనే ఇరువురిని అరెస్టు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డిని డిఎస్పి మురళి నాయక్ ,సిఐ చాంద్బాషా ఎంపీ అవినాష్ రెడ్డి స్వగృహానికి వెళ్లి అరెస్టు చేయగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని సిఐ హాజీవల్లి ,ఎస్సై నారాయణలు ఆయన స్వగృహం వద్ద అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి తనను అరెస్టు చేయవద్దని తాము ఎలాంటి అల్లర్లకు గొడవలకు పాల్పడలేదని ప్రజాస్వామ్యబద్ధంగా శాంతి యుతంగా ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేయడంతో వైఎస్ఆర్సిపి అభిమానులు పోలీసులను చుట్టుముట్టగా వారిని పోలీసులు చెదరగొట్టి పోలీసులు ఎంపీ అవినాష్ రెడ్డిని అరెస్టు చేసి ఎర్రగుంట్ల కు తరలించారు. అలాగే ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని కూడా పోలీసులు అరెస్టు చేస్తుండగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అనుచరులు పెద్ద ఎత్తున అడ్డుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పులివెందులకు ప్రజాస్వామ్యం వచ్చిందని ప్రజాస్వా మ్యబద్ధంగా పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికలు జరుగుతూ ఉన్నాయని తనకు ఎలాంటి నేర చరిత్ర లేదని ఎప్పుడు కూడా ఎన్నికలను అడ్డుకోలేదని అటువంటి అప్పుడు తనను అరెస్టు చేయడం ఏమిటని పోలీసులను ప్రశ్నించారు అయితే పోలీసులు తమ ఉన్నతాధికారుల నుంచి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు ఎమ్మెల్సీని అరెస్టు చేయవలసిందిగా చెప్పారని అందువల్లనే అరెస్టు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని అరెస్టు చేస్తున్న సమయంలో ఆయన అనుచరులు అడ్డుకున్నారు వారిని పోలీసులు చెదరగొట్టి ఎమ్మెల్సీని అరెస్టు చేసి ఈడుపులపాయలోని ఆర్కే వ్యాలీ పోలీస్ స్టేషన్కు తరలించారు. పులివెందుల మండలంలో జరుగుతున్న జడ్పిటిసి ఉప ఎన్నికలను డిఐజి కోయ ప్రవీణ్ తో పాటు జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ,ఎస్పీ అశోక కుమార్ ఇతర పోలీసు అధికారులు పర్యవేక్షించారు. వారు మాట్లాడుతూ పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నిక ఎలాంటి ఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుగుతోందని పేర్కొన్నారు ఎక్కడ కూడా ఎటువంటి అల్లర్లు జరగలేదని ఉప ఎన్నికలను ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నామ న్నారు .అలాగే ఓటర్లు స్వతంత్రంగా వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఒకటి రెండు చోట్ల చిన్నపాటి అల్లం తప్ప ఎక్కడ గొడవలు లేవని కలెక్టర్ పేర్కొన్నారు ఇలాంటి అలాంటి సంఘటన జరగకుండా ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు ఎన్నికల ముఖ్య సమయానికి 76.3 శాతం జరిగాయని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు

# పౌష్టికాహార లోపం, రక్తహీనత నివారణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

**● విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**




**కర్నూలు ఆగస్టు 12:-** విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం అని, పిల్లల్లో పౌష్టికాహార లోపం, రక్తహీనత నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.మంగళవారం స్థానిక బి.క్యాంప్ లో ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను అందచేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న పిల్లల్లో, బాల బాలికల్లో పౌష్టికాహార లోపం, రక్తహీనతకు కారణమయ్యే నులిపురుగులను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తోందన్నారు. నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రతి ఒక్కరు ఆల్బెండజోల్ మాత్రలను వేసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమాన్ని సంవత్సరంలో ఫిబ్రవరి, ఆగస్టు నెలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. నులిపురుగులు శరీరంలో ఉంటే రక్త హీనత కు గురి కావల్సి వస్తుందని, అందువల్ల విద్యార్థులందరూ ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏదైనా కారణం చేత మాత్రలు అందని విద్యార్థులకు వారు పాఠశాల రాగానే మాత్రలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమన్నారు. చదువు మీద శ్రద్ధ పెట్టి చదువుకోడానికి, మెదడు చురుగ్గా పనిచేయడానికి విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలన్నారు.ఐరన్ తో కూడుకున్న పౌష్టికాహారాన్ని తీసుకొని రక్తహీనత లేకుండా ఉండాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో వైద్యులు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించినప్పుడు హిమో గ్లోబిన్ శాతం తక్కువ ఉన్నట్లయితే, వారికి ఏఎన్ఎం లు ఐరన్, ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్ లను ఇస్తున్నారా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాఠశాలకు కాంపౌండ్ వాల్ కావాలని పాఠశాల సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ డిఈఓ ను ఆదేశించారు. కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డా. శాంతి కళ, డి ఈ ఓ శామ్యూల్ పాల్, హెడ్ మాస్టర్ మేరీ సునీత తదితరులు పాల్గొన్నారు.

# అందరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలి



**చిట్వేలి ఆగస్టు 12:-** చిట్వేలి తాసీల్దార్ స్పందన పేర్కొన్నారు. స్థానిక పంచాయితీ కార్యాలయం ప్రాంగణంలో చిట్వేలి హెల్ప్ లైన్ సొసైటీ (సి హెచ్ ఎస్ )ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన అన్నధానం, మంచినీరుఫ్రిడ్జ్, వస్తు వితరణ కేంద్రా ను ఆమె ప్రారంభించారు.అనంతరం స్థానిక హోటల్ యజమానులు గణేష్, శివ, గిరి లు వితరణ చేసిన ఆహారపోట్లాలను తాసీల్దార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాసీల్దార్ స్పందన మాట్లాడుతూ సేవచేయాలంటే గొప్ప మనస్సు ఉండాలని, అలాంటివారు చిట్వేలిలో ఉండడం ఆనందంగా ఉందన్నారు. సి హెచ్ ఎస్ కార్యదర్శి గాడి. ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ విశేషదినాలలో అన్నధానంచేయదలచిన వారు, పండుగలు, శుభ కార్యాలయసందర్భంగా మిగిలిపోయిన ఆహారాన్ని ఫ్రిడ్జ్ లో నిల్వవుంచి అన్నార్థుల ఆకలి తీర్చడంకోసం పు డ్ బ్యాంక్,దాహార్థుల దాహం తీర్చడంకోసం ఫ్రిడ్జ్,మన అవసరం తిరినవి, ఇతరులకు ఉపయోగపడేవి ఏవైనా వస్తువు లు (కొత్తవి, మరియు పాతవి )భ ద్రపరచి అవసరమైన వారికి పంపిణీ చేయడం కోసం ఈకేంద్రలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సి హెచ్ ఎస్ వ్యవస్థపాక అధ్యక్షులు మన్ను రు. భాస్కర్ రెడ్డి, మానవత సేవా సంస్థ బాధ్యులు మునిరావు, సాయిరాం, సభ్యులు జానీ, సుధీర్ రెడ్డి,పంచాయితీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, తిరుమల రెడ్డి, సురేంద్ర రెడ్డి, సురేష్, శివ, రంగారెడ్డి,పెంచలయ్య, జిల్లా బి జె పి.కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి, సాయి, అవినాస్, పంచాయితీ సిబ్బంది, స్వచ్ఛందసేవకులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా మువ్వన్నెల జెండా ఎగురవేసి దేశభక్తిని చాటాలి

**1.1 కిలోమీటర్ల పొడవు తిరంగా ప్రదర్శనలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు ఆగస్టు 12:-** ప్రతి ఇంటా మువ్వన్నెల జెండా ఎగురవేసి దేశభక్తిని చాటి చెప్పాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు.మంగళవారం ఉదయం నగరం లోని సుంకేసుల రోడ్డులో ఉన్న సెయింట్ జోసెఫ్ కళాశాల నుండి కొండారెడ్డి బురుజు వరకు 2,800 మంది సెయింట్ జోసెఫ్ కళాశాల విద్యార్థుల చే 1.1 కిలోమీటర్ల పొడవు గల మువ్వన్నెల జెండా ప్రదర్శనా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.హర్ ఘర్ తిరంగా ప్రదర్శనలో భాగంగా నిర్వాహకులు గ్లోబల్ టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ ఖాజా మాలిక్, సెయింట్ జోసెఫ్ కళాశాల సిబ్బంది, విద్యార్థుల సహకారంతో 1.1 కిలోమీటర్ల పొడవైన జాతీయ జెండాను ప్రదర్శించడం జరుగుతోందన్నారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత భావాలు కలుగుతాయని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 15 వ తేదీ వరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. భారతదేశంలో ఇంతకు మునుపు గుజరాత్ రాష్ట్రంలో పొడవైన జాతీయ జెండాను ప్రదర్శించారని, ఇప్పుడు కర్నూలులో అంతకంటే పొడవైన 1.1 కిలోమీటర్ల పొడవు జాతీయ జెండాను ప్రదర్శించి, వరల్డ్ రికార్డ్స్ ఇండియా లో స్థానం సంపాదిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని రికార్డు చేసేందుకు వరల్డ్ రికార్డ్స్అఫ్ ఇండియా కు చెందిన రిప్రజెంటేటివ్ వచ్చారని కలెక్టర్ తెలిపారు.ప్రదర్శనలో మూడు, నాలుగు సంవత్సరాల వయసుగల చిన్న పిల్లలు భారత మాత, సుభాష్ చంద్రబోస్, మహాత్మా గాంధీ,జవహర్ లాల్ నెహ్రూ, స్వామి వివేకానంద,అల్లూరి సీతారామరాజు తదితర స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకర్షించారు. ఈ సందర్భంగా ఎన్ సిసి విద్యార్థుల నుండి జిల్లా కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించారు.తిరంగా ప్రదర్శనలో జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, ఖాజా మాలిక్ (గ్లోబల్ టౌన్ షిప్ మేనేజింగ్ డైరెక్టర్), పవన్ సోలంకి (వరల్డ్ రికార్డ్స్ ఆఫ్ఇండియా రెప్రజెంటేటివ్), సెయింట్ జోసెఫ్ కళాశాలకు చెందిన డీన్(అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్) శ్రీమతి శౌరీలు రెడ్డి ప్రిన్సిపల్ శాంత, కళాశాల సిబ్బంది, ఎన్సిసి విద్యార్థులు, సెయింట్ జోసెఫ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్తు, హెచ్ఐవిపై యువతకి అవగాహన అవసరం

**● జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు**




**పులివెందుల ఆగస్టు 12:-** మత్తు మరియు హెచ్ ఐ వి పై యువత అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు పిలుపునిచ్చారు. పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో మంగళవారం నిర్వహించిన హెచ్ ఐ వి, మాదక ద్రవ్యాల నివారణ కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చేపట్టబోతున్న మాసోత్సవాల కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు, ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ ఐ వి, ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష వీడాలని, ముఖ్యం గా యువత మాదక ద్ర,వ్యాలు, మత్తు పానీయల పై అవగాహన కలిగి ఉండాలని, నిత్యం వీటి పై చర్చ జరుపుకోవాలని, ప్రతిఒక్కరు తరచూ మాట్లాడుకొంటూ ఉండాలని తద్వారా హెచ్ ఐ వి అరికట్టడం సాధ్యం అవుతుంది అని, అలాగే గంజాయి, బ్రౌన్ షుగర్ లాంటి మత్తు ఇచ్చే వాటిని నిర్మూలించేందుకు యువత ముందుండాలన్నారు.ఈ కార్యక్రమం లో రెసిడెన్షియల్ మెడికల్ అధికారి నవీన్,పులివెందుల ప్రాంత ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఖాజా మొయిద్దీన్, ఎయిడ్స్ నియంత్రణ విభాగం వైద్యులు డాక్టర్ సౌజన్య, డాక్టర్ శ్రీనివాస్,ఐసీటీసీ,ఎస్ టీడీ, పొగాకు నియంత్రణ, టీబీ కౌన్సిలర్ లు వెంకటసుబ్బయ్య, బాదల్ వల్లి, సుమలత, భాగ్యలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ నాగేష్, సీడీ ఎస్ మేనేజర్ వలి, సిబ్బంది,సీనియర్ అసిస్టెంట్ నరేష్, ఆసుపత్రి సిబ్బంది,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# తీగుల్ ఎస్సీ హాస్టల్ వార్డెన్, డీఎస్సీ డివో కవితని సస్పెండ్ చేయాలి

**● జిల్లా అధ్యక్షులు గుడికందుల రవి**



**సిద్దిపేట ఆగస్టు 12:-** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రహమాన్ కి తీగుల్ హాస్టల్ వార్డెన్ రామస్వామి మరియు డీఎస్సీడివో కవిత పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గుడికందుల రవి మాట్లాడుతూ గత 45 రోజుల క్రితం సిద్దిపేట జిల్లా జగదేవ్పూర్ మండలం తీగుల్ ఎస్సీ హాస్టల్ ను ఆధ్వర్యంలో సందర్శించి అనంతరం విద్యార్థులతో వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా హాస్టల్లో ఉన్నటువంటి విద్యార్థులు వారి సమస్యలను చెపుతూ మెనూ పాటించకపోవడం, పరిశుభ్రత పాటించకపోవడం, శౌచాలయాలను శుభ్రం చేయకపోవడం, అలాగే ఇప్పటివరకు వచ్చినటువంటి కాస్మోటిక్ చార్జీలను విద్యార్థులకు ఇవ్వకపోవడం, వార్డెన్ సమాన పాలన పాటించకుండా అందుబాటులో లేకపోవడం ఇదే అదునుగా సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరించడం లాంటి సమస్యలను విద్యార్థులు మా దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సమస్యలపై డిఎస్సిడివో కవిత కి వినతిపత్రం అందజేసిన కూడా ఇప్పటివరకు ఆ వార్డెన్ పై చర్యలు తీసుకొని పరిస్థితి నెలకొన్నది. అలాగే జిల్లాలో ఈ విధంగా చాలా హాస్టల్లో విద్యార్థులను దోపిడీ చేస్తున్న వార్డెన్లపై చర్యలు చేపట్టడం కోసం హాస్టల్స్ ను సందర్శించి పర్యవేక్షించాలని చెప్పాము. కానీ ఈరోజుకి వారు ఏ ఒక్క హాస్టల్ నీ కూడా సందర్శించలేదు. దీని వెనక డిఎస్సిడివో మరియు వార్డెన్లు కుమ్మక్కయ్యారానీ ఈ విషయంపై విచారణ జరిపి వార్డెన్ మరియు డీఎస్సీడీవో పై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు హేమంత్, ప్రకాష్, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పిటిసి ఉప ఎన్నిక సందర్బంగా పోలింగ్ ప్రక్రియ పరిశీలన

**● అత్యాధునిక డ్రోన్ కెమెరాలు, సి.సి కెమెరాలతో నిఘా**



**పులివెందుల ఆగస్ట్ 12:-** పులివెందుల కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుండి పర్యవేక్షిస్తూ పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసిన కర్నూలు రేంజ్ డి.ఐ.జి కోయ ప్రవీణ్ , కడప జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పిటిసి ఉప ఎన్నిక నేపథ్యంలో కర్నూలు రేంజ్ డి.ఐ.జి కోయ ప్రవీణ్ , కడప జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ మంగళవారం పులివెందుల పట్టణంలోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుండి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేసిన అత్యాధునిక డ్రోన్ కెమెరాలు, సి.సి కెమెరాల ద్వారా ఏకకాలంలో ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. పులివెందుల జెడ్పిటిసి స్థానంలో తుమ్మలపల్లి, నల్లపురెడ్డి పల్లి, ఒంటిమిట్ట జెడ్పిటిసి పరిధిలోని కొత్త మాధవరం, ఒంటిమిట్ట లో పోలింగ్ సరళి పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ వీడియో వాల్ పై విజువల్స్ పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ పర్యవేక్షణకు ఒంటిమిట్టలో పోలింగ్ కేంద్రాల వద్ద 24 అత్యాధునిక సి.సి కెమెరాలు, పులివెందుల పోలింగ్ కేంద్రాల వద్ద అత్యాధునిక 15 సి.సి కెమెరాలను ఏర్పాటు చేశారు అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు , పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్.పి



**పులివెందుల ఆగస్ట్ 12:-** పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నిక నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ పోలీస్ అధికారులకు సూచనలు చేసిన జిల్లా ఎస్.పి పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నిక నేపథ్యంలో జెడ్పిటిసి స్థానం పరిధిలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను మంగళవారం జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ పరిశీలించారు. ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కు ను వినియోగించుకునే విధంగా పోలీస్ అధికారులకు బందోబస్తుపై పలు సూచనలు చేశారు. అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.

# బొందలవాడ సర్పంచ్ ఆలం శిరీషకు అరుదైన గౌరవం

**● రాజ్ భవన్‌లో గవర్నర్ అట్ హెూమ్ కార్యక్రమానికి ఆహ్వానం**



**నార్పల ఆగస్టు 12:-** ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గౌరవనీయులైన రాష్ట్ర గవర్నర్ ఆధ్వర్యంలో రాష్ట్రం లో వివిధ క్యాడర్ లలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులకి గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ రాజ్ భవన్ లో అట్ హెూమ్ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా నార్పల మండలం బొందలవాడ సర్పంచ్ ఆలం శిరీష కి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సచివాలయం నుండి ఆహ్వానం అందింది ఆలం శిరీష గతం లో నార్పల మండల జడ్పీటీసి గా.. జిల్లా పరిషత్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ స్థాండింగ్ కమిటీ చైర్మన్ గా కూడా తమ విశిష్ట సేవలు అందించారు ఈ ఆహ్వానం పట్ల ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# మైనారిటీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా రఫీ



**నెల్లూరు, ఆత్మకూరు,ఏఎస్ పేట, ఆగస్టు 12:**దళిత గిరిజన మైనారిటీ సంఘాల జేఏసీ జిల్లా మైనారిటీ విభాగ యువత అధ్యక్షుడిగా ఏఎస్ పేట మండలం రంగన్న పాడు గ్రామానికి చెందిన షేక్ రఫీ ను ఎంపిక చేశారు. అలాగే మండల అధ్యక్షుడిగా రాజవోలు గ్రామానికి చెందిన షేక్ ఖాజా హుస్సేన్ ను ఎంపిక చేసినట్లు జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పాలకీర్తి రవి తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని కేకే రెసిడెన్సీలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత గిరిజన మైనార్టీ సంఘాల జేఏసీ తరఫున పార్టీలతో సంబంధం లేకుండా దళిత గిరిజన మైనార్టీల సమస్యలపై జేఏసీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. దళిత గిరిజన మైనారిటీ సంఘాల హక్కులతో పాటు వారి కుటుంబాలకు ప్రభుత్వాల నుండి అందవలసిన మౌలిక సదుపాయాల కోసం తమ జేఏసీ నిరంతరం పోరాటం చేస్తుందని ప్రస్తుతం దళిత గిరిజనపై జరుగుతున్న దాడులకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి దాడులను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నూతనంగా పదవులు చేపట్టిన యువత తమ జాతి సోదరుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలన్నారు. జిల్లా యువజన మైనారిటీ విభాగం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రఫీ మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాకు ఇచ్చిన పదవికి వన్నె తెచ్చేటట్టు పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ అధ్యక్షుడు తుమ్మల మస్తాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సముద్రాల దావీదు, రాష్ట్ర మైనార్టీ విభాగం అధ్యక్షురాలు చల్ల మాధవి, నెల్లూరు జిల్లా దళిత యూత్ వింగ్ అధ్యక్షుడు తుమ్మ వాసు, ఏఎస్ పేట మండలానికి చెందిన అల్లా బాక్షు, మన్సూర్, షరీఫ్, ప్రదీప్, హరీష్,ప్రసాద్, ఆసిఫ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి రెడ్ రిబ్బన్ క్విజ్ పోటీలు





**నంద్యాల ప్రతినిధి, ఆగస్టు 12:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లా సర్వోన్నత అధికారి శ్రీమతి రాజకుమారి గనియా గారి అనుమతితో జిల్లా వైద్య ,ఆరోగ్యశాఖ - ఎయిడ్స్ నియంత్రణ ,నివారణా విభాగం నంద్యాల ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులు మరియు యువతలో హెచ్ఐవి,డ్రగ్స్ పట్ల అవగాహన కలిగించేందుకు ఉద్దేశించిన యూత్ ఫెస్ట్ - 2025 కార్యక్రమంలో భాగంగా మంగళవారం పోస్టర్లు ఆవిష్కరించి, నంద్యాల జిల్లా వైద్యా , ఆరోగ్య అధికారి డాక్టర్ వేంకటరమణ మాట్లాడుతూ దేశ భవిషత్ యువత మీద ఆధారపడి ఉంటుందని అలాంటి యువత ఉన్నతమైన ఆలోచనలు , జీవన నైపుణ్యాలు కలిగి వుండాలని, క్షణిక అవేశముతో తప్పుడు ఆలోచనలవల్ల భవిషత్తు నాశనము చేసుకోకుండా ఉండాలని సూచించారు. జిల్లా లేప్రసి, ఎయిడ్స్,టిబి అధికారి డాక్టర్ శారదా బాయి మాట్లాడుతూ యూత్ ఫీస్ట్ లో భాగంగా ఇంటర్మీడియేట్ విద్యా విభాగం వారి సమన్వయంతో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలోని 11వ తరగతి చదువుతున్న విద్యార్థిని ,విద్యార్థులకు జిల్లా స్థాయి క్విజ్ పోటీలు మంగళవారం నంద్యాల నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ జిల్లా స్థాఈ క్విజ్ పోటీలలో ఇద్దరు విద్యార్థులతో కూడిన 31 టీములు పాల్గొన్నాయి. ఈ సందర్బంగా డాక్టర్ ఓ లలితా మాట్లాడుతూ యువత అవగాహనా రాహిత్యం మరియు సామాజిక మద్యమాల ప్రభావము వల్ల తప్పుడు దారిలో వేల్తున్నారని, అందుకు ఇలాంటి కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తున్నమని చేప్పినారు. పోటీలలో పాల్గోన్నా అందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ అలీ హైదర్, ప్రభుత్వ బాలికల కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ సునిలా కుమారి, రామకృష్ణా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బయ్య, రెడ్ క్రాస్ దస్తగిరి, వివిధ కళాశాల అద్యపకులు, గణాంక అధికారి దేవి శంకర్ గౌడ, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఐ సి టి సి - కౌన్సిలర్లు నాగేంద్ర, షేక్ షావలీ, విజయ మహిళా మండలి సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ వేంకట సుబ్బయ్య , తదితరులు పాల్గొన్నారు. ఈ క్విజ్ పోటీల్లో గేలిచిన వారికి మోదటి బహుమతిగా రూ.. 5000/- రేండవ బహుమతిగా రూ..4000/- మరియు మూడవ బహుమతిగా రూ 3000/- ఇస్తున్నామని పాల్గోన్నా వారికి ప్రశంసా పత్రాలు అందజేస్తామని అధికారులు తెలిపారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

**● యూటీఎఫ్ జిల్లా పూర్వ గౌరవాధ్యక్షులు ఎన్ఎస్ బాబు**





**డోన్ టౌన్, ఆగస్టు 12:**ఎస్ టి ఎఫ్ ఐ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యుటిఎఫ్ డోన్ ప్రాంతీయ కార్యాలయం నందు జిల్లా పూర్వ గౌరవ అధ్యక్షులు ఎన్ఎస్ బాబు ఎస్ టి ఎఫ్ ఐ పతాక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు బివై సుబ్బరాయుడు మాట్లాడుతూ దేశంలోని ఒకే భావసారూప్యత కలిగిన ఉపాధ్యాయ సంఘాలన్నింటిని ఒక తాటిపైకి తీసుకొచ్చి ఎస్ టి ఎఫ్ ఐ ను మన రాష్ట్ర మాజీ అధ్యక్షులు దాచూరి రామిరెడ్డి స్థాపించారు. దేశంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకు ఎస్ టి ఎఫ్ ఐ పోరాడుతుందని అలాగే నూతన విద్యా విధానం వంటి సమస్యలపై దేశవ్యాప్తంగా ఎస్ టి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. యూటీఎఫ్ సీనియర్ నాయకులు లతీఫ్, క్రిష్ణగిరి నాయకులు రామమూర్తి ,డోన్ మండల అధ్యక్షులు లక్ష్మీ నాయక్, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసులు, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన కార్యక్రమం



**బేతంచెర్ల ఆగస్టు 12:** బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామ సచివాలయం లో రిసర్వ్ డిటి జి. మహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డి టి మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ... భూ రికార్డుల సచ్చికరణ ( ఎఫ్ పి ఓ ఎల్ ఆర్ ) లో భాగంగా రైతు పేర్లు తప్పుగా ఉంటే సవరించుకోవడం, భర్త చనిపోతే భార్యకు భూ హక్కులు ఎక్కించడం , అమ్మిన వ్యక్తి కొనుగోలుదారుకు ఆన్లైన్ చేయడానికి , ఆన్లైన్లో డబల్ ఖాతాలు ఉంటే కరెక్షన్ చేసుకోవడానికి పలు ఆప్షన్లు ఉన్నాయని వాటిని గ్రామంలోని రైతులందరూ ఉపయోగించుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ ఉన్నం. ఎల్ల నాగయ్య, సర్పంచ్ రాజు, ఎంపిటిసి వెంకట లక్ష్మమ్మ, పంచాయతీ సెక్రెటరీ లు బాలకృష్ణ, శివ నాగయ్య,విఆర్ఓ మధు, విలేజ్ సర్వేయర్ లు సోఫియా బేగం,వేణు గ్రామ రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దిలేటి స్వామి హుండీ లెక్కింపు

**- ఆలయానికి 69.12 లక్షలు ఆదాయం**

**- ఆలయ ఉప కమిషనర్, ఈఓ రామాంజనేయులు**



**బేతంచెర్ల ఆగస్టు 12:**బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామ సామిపం లో వెలసిన మద్దిలేటి స్వామి హుండీ లెక్కింపు ఆలయ ఉప కమిషనర్ రామాంజనేయులు, దేవదాయ శాఖ అధికారి మోహన్ మరియు దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ రమేష్ ల ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఆలయ ఈ ఓ రామాంజనేయులు మాట్లాడుతూ... స్వామి, అమ్మవార్ల హుండీ లెక్కింపు 76 రోజులకు గాను 69,12,094 రూపాయలు నగదు, 33 గ్రాముల బంగారం,2 కేజీ ల 300 గ్రాముల వెండి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ హుండీ లెక్కింపు బేతంచెర్ల పట్టణానికి చెందిన బాలాజీ సేవా సమితి సభ్యులు,అమ్మవారి శాల సేవా సమితి మరియు కర్నూల్ పట్టణానికి చెందిన మద్దిలేటి స్వామి సేవకులు పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్బరాయునికి నూతన ధర్మకర్తల మండలి యామకమునకు నోటిఫికేషన్ విడుదల..!



**నంద్యాల ఆగస్టు 12:**ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానమునకు నూతన ధర్మకర్తల మండలి నియామకము నిమిత్తము నోటిఫికేషన్ విడుదల అయినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ మంగళవారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో ఆర్టి నెంబర్ 861 ని అనుసరించి కమిషనర్ దేవాదాయ శాఖ సిఓఈ -12026(31)/8/2025 మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయని నేటి నుండి ధర్మకర్తల నియామకము నిమిత్తము ఆసక్తి గలవారు 20 రోజులలోపు తమ యొక్క దరఖాస్తును దేవస్థానము కార్యాలయం పని వేళల యందు సమర్పించ వలసిందిగా ఆయన కోరారు.

# సమస్యలు పరిష్కరించాలంటూ గ్యారేజ్ ఆవరణంలో ధర్నా

**ఆళ్లగడ్డ ఆగస్టు 12:** డిపో పి టి డి ఉద్యోగులు మంగళవారం గ్యారేజీ ఆవరణంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి కేఆర్ శేఖర్, అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డిలు మాట్లాడుతూ పి ఆర్ సి కమిషన్ వెంటనే వేయాలని,ఐ అర్ వెంటనే ఇవ్వాలన్నారు. పెండింగ్ ఉన్న నాలుగు డిఎ లను ఇవ్వాలన్నారు. నాలుగు సంవత్సరాలుగా ఆగి ఉన్న ప్రమోషన్లను వెంటనే ఇచ్చి ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. అలాగే అపరిస్కృతంగా ఉన్నటువంటి గ్యారేజీ సమస్యలను, మహిళా సమస్యలను పరిష్కరించాలన్నారు. ఆర్టీసీలో పాత వైద్య విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ ఓ గుంటనక్క !


పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ మరోమారు ప్రేలారు. మొననటి ఆపరేషన్ సింధూర్‌తో బుద్ధి రానట్టుగా ఉంది. భారత్ చేసిన తప్పు ఏంటంటే పక్కలో బల్లెంలా ఉన్న పాక్‌ను నమ్మడమే. కాల్పుల విరమణను నోటిమాటగా నమ్మి విరమించుకోవడం తప్పు. ఇకపోతే భారతదేశ విభజనతో పాకిస్థాన్ ఏర్పడిందన్న కనీస జ్ఞానం లేని పాలకులు ఇప్పుడు భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. అమెరికా ద్గగరకు తీసే కొద్దీ పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ నెచ్చిపోయి మాట్లాడుతున్నారు. అమెరికాను ఉగ్రవాదులు వెంటాడి ట్విన్ టవర్స్‌ను కూల్చి విషయం మర్చి పోయిన ట్రంప్ భారత్‌ను వ్యతిరేకించే క్రమంలో పాక్‌ను మళ్లీ చేరదీస్తు న్నాడు. పాక్ పన్నాగాలు తెలిసీ మనం మొన్నటి ఆపరేషన్ సిందూర్ సమయంలో అనవసరంగా తొందర పడ్డామా అన్నది ఆలోచించాలి. మునీర్ లాంటి గుంటనక్కలను ఇంకా నమ్మకుండా జాగ్రత్త పడాలి. ఇకపోతే స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోబోతున్న తరుణంలో భారత స్వాత్ర్య ఉద్యమ చరిత్ర గురించి ప్రజలు తెలుసుకోవాలి. బ్రిటిషర్ల దమనకాండ కన్నా విభజన వల్ల జరిగిన రక్తపాతమే అధికం. దాదాపు పదిలక్షల మంది ఊచకోతకు గురయ్యారంటే ఆ రక్తపాతం ఎంతగా పారిందో నేటితరం తెలుసుకోవాలి. విభజన గాయాలను అధ్యయనం చేయాలి. బ్రిటిష్ వారు పోతూపోతూ దేశాన్ని మతప్రాతిపదకన విభజించే చిచ్చు పెట్టారు. ఇందుకు గాంధీ, నెహ్రూ,జిన్నాల పాత్రను కాదనలేం. ఒక్కటిగా ఉన్న భారతావనిని ముక్కలు చేద్దామ్న ప్రతిపాదనను ఆనాడు గాంధీ,నెహ్రూలు పట్టించుకోలేకపోయారు. బ్రిటిష్ వారు పాలించడం వల్ల కలిగిన నష్టం కంటే విభజించడం వల్ల కలిగిన నష్టం పూడ్చుకోలేకుండా పోయింది. పాక్ ఇప్పుడు పక్కలో బల్లెంలా ఉగ్రవాదంతో భారత్‌తో చెలగాటమాడుతోంది. విభజనను ఆపడానికి నాటి నాయకులకు శక్తి లేకుండా ..స్వాతంత్ర్యంతో ముడిపెట్టి చేతులు కట్టేశారు. ఓ రకంగా ఈ నష్టం భూమ్యా కాశాలు ఉన్నంత వరకు తీరవనే చెప్పాలి. మతతత్వం సమాజాన్ని కార్చిచ్చులా భస్మీపటలం చేస్తుందని ఆనాటి విభజన రుజువు చేసింది. నేటికీ అది రావణకాష్టంలా రగులూతనే ఉంది. అందుకు ఇటీవలి పహల్గమ్ వరకు ఎన్నో రక్తపాతాలను చూఊశాం. విద్వేషం, విధ్వంసాలతో కూడా విభజన సాగింది. భరత మాత నుదిటిపై నేటికీ ఆ రక్తపు చారికలు ఇంకా వరదలా కొనసాగుతూనే ఉన్నాయి. అలాంటి మహా భయంకరమైన విధ్వంసం, విషాదం మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు చోటు చేసుకొంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంబరం కంటే దేశ విభజన కారణంగా జరిగిన రక్తతర్పణమే భయంకర విషాదంగా మారింది. లక్షలాది అమాయకులు ఊచకోతలకు గురయ్యారు. వేలాదిమంది మహిళలు అత్యాచారాలకు గురయ్యారు. ఆస్తులు లూటీ అయ్యాయి. స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకోబోతున్నవేళ దేశం మరోమారు నాటి విభజన రక్తపాతాన్ని గుర్తు చేసుకోవాలి. మతతత్వం మనుషులను ఎంత భయంకరంగా విభజిస్తుందో అన్నది మరువలేని గాయంగా మిగిలింది. అన్నదమ్ముల్లా ఉన్న హిందూముస్లింలను మతం పేరుతో బ్రిటిషర్లు విభజించి పాలించారు. ఇదే మీ దేశం అంటూ గీతగీసి వెళ్లారు. జాతీయోద్యమం కులమతాలకు అతీతంగా ప్రజలను ఏకం చేస్తుంటే కొందరు రాజకీయనేతలు స్వార్ధ ప్రయోజనాలను ఆశించిన మతతత్వం రాజేసారు. 1937 నాటికి అది మరింత తీవ్రస్థాయి దాల్చింది. జిన్నా ద్విజాతి సిద్దాంతాన్ని ముందుకు తెచ్చాడు. ఈ దేశంలో ఇతర మతాలను అణచివేసి హిందూరాజ్యం స్థాపించాలని కాంగ్రెస్ ప్రయత్ని స్తోందని జిన్నా రెచ్చగొట్టుడు ప్రసంగాలు మొదలెట్టాడు. గాంధీ మీద తీవ్ర విమర్శలు చేశాడు. దీంతో సొంత గడ్డ మీద హిందువులంతా బానిసలయ్యారు. విభజిత పాక్ భూభాగం నుంచి గుట్టలుగా శవాలు ఢిల్లీకి వచ్చాయి. అక్కడి హిందువులను ఊచకోత కోశారు. ఊచకోతలు తప్పించుకుని మిగిలిపోయిన వారు పాక్‌లో బలవంతంగా ముస్లింలుగా మారాల్సి వచ్చింది. బలవంతపు మతమార్పిళ్లతో ఇస్లాంలోకి మార్చారు. ఇది మన స్వాతంత్ర్య చరిత్రలో మిగిలిన విషాదం. భారత జతీయోద్యమంలో లక్షలాది హిందూ ముస్లిం ప్రజలు భుజం భుజం కలుపుకొని కదన రంగంలో పోరాడితే... జిన్నా విద్వేషాగ్నిని రగిలించే ప్రయత్నాలకు బ్రిటిషర్లు ఆజ్యం పోశారు. మతాలకు అతీతంగా అనేకమంది నాయకులు స్వరాజ్యం




కోసం పోరాడుతుండగానే ముస్లిం లీగ్ చాపకింద నీరులాగ మతతత్వాన్ని విస్తరింపచేసింది. 1947 నాటికి అది పతాకస్థాయికి చేరింది. పోతూ పోతూ బ్రిటీషు వాళ్లు మన దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చటానికి, ఇంకా అనేక కార్చిచ్చులు రగిలించటానికి కారణమైంది. మరోపక్క కాంగ్రెస్‌లో అధికారం కోసం జరిగిన ముఠా తగాదాలు కూడా దీనిని చిన్నదిగా చేశాయి. తూర్పు బెంగాల్లో మైనార్టీలుగా ఉన్న హిందువుల మీద దాడులు జరిగా యి. ఒకదానికి ఒకటి ప్రతీకారంగా మతతత్వవాదులు ప్రజలను రెచ్చ గొట్టారు. హిందూ – ముస్లిం విబేధాలు దారుణ మారణ కాండకు దారి తీసినా పెద్దా పట్టించుకోలేదు. ఇండియా వైస్రాయి మౌంట్ బాటన్ ... ఏప్రిల్‌లో రాజకీయ పక్షాలతో చర్చలు జరిపాడు. తరువాత 1947 ఆగస్టు 14 అర్ధరాత్రి దేశ విభజన, స్వాతంత్ర్య ప్రకటన చేశాడు. ముస్లింలీగ్ ప్రేరేపించిన మతతత్వం విజృంభించి, దేశం రెండుగా విడిపోయింది. ఇలా స్వాతంత్ర్య ఉత్సాహం ఉవ్వెత్తున లేవాల్సిన 1947 ఆగస్టు 15.. మతకలహాల నీడతో అంధకారమై పోయింది. మత ప్రతిపాదికన ప్రజలు తమ తమ ఇళ్లను, ఆస్తులను వదిలి వెళ్లిపోవాల్సి వచ్చింది. అదే సందర్భంలో పిచ్చెక్కిన మతోన్మాదం దాడులకు, దౌర్జన్యాలకు బరి తెగించింది. హత్యలూ, అత్యాచారాలూ, అత్యంత అమానవీయ సంఘటన లూ చోటు చేసుకున్నాయి. రైళ్లు రక్తసిక్త మృతదేహాలతో, అగమ్యగోచర విషాద వదనాలతో ప్రయాణించాయి. వేలాది మంది ప్రజలు తమ ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా తమదైన నేలను వదిలి, తమది కాని గడ్డ మీదికి కేవలం మతం ప్రతిపాదికన కాందిశీకులుగా తరలిపోవాల్సి వచ్చింది. మధ్యలోనే ఎంతో మంది తమ కుటుంబ సభ్యులను కోల్పోయారు. మహిళలను ఎవరెవరో బలవంతంగా లాక్కెళ్లిపోయి, అత్యాచారాలకు పాల్పడ్డారు. వేలాదిమంది బాలబాలికలు తమ తల్లిదండ్రుల నుంచి తప్పిపోయి, అనాథలై పోయారు. ప్రజలకు అవసరమూ, ఆమోదమూ లేని దేశ విభజన సృష్టించిన ఇలాంటి విషాద, విచారకర దృశ్యాలెన్నో ఇప్పటికీ కళ్లముందు కదలాడుతున్నాయి. ఇవన్నీ తెలుసుకోవాలి. దాదాపు 2 శతాబ్దాలు ఏండ్లు భారత్‌ను ఏలిన ఆంగ్లేయులు వెళ్లిపోతూ భారత ఉపఖండంలో పెట్టిన విభజన చిచ్చు నేటికీ దాయాది దేశాల మధ్య రగులుతూనే ఉన్నది. దేశ విభజనతో సుమారు 1.5 కోట్ల మంది పౌరులు నిరాశ్రయులయ్యారు. దాదాపు పది లక్షల మందిని బలితీసుకున్న విభజన గీత నేటికీ రక్తమోడుతూనే ఉన్నది. భారతదేశం నుంచి 60 లక్షల మంది పాకిస్థాన్‌కు తరలిపోతే.. పాకిస్థాన్ నుంచి 40 లక్షల మందికి పైగా భారతదేశానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణల్లో రెండు లక్షల నుంచి 20 లక్షల మంది వరకు మరణిం చారని చరిత్ర చెబుతోంది. చట్టాన్ని అమలు చేసే వారు లేక మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరిగాయి. విభజిత పాక్, బంగ్లాలో ఇంకా ఛాందసవాద మతోన్మాదుల విజృంభణ కారణం గా అక్కడి మైనార్టీ హిందువులు విధిలేక మతం మారడ మో, హత్యలకు గురికావడమో జరుగు తూనే ఉంది. చరిత్ర తెలి యని మునీర్ లాంటి మూర్ఖులు భారత్ గురించి ప్రేలుతుంటే చూస్తూ ఊ రుకోవడం సరికాదు.సరైన సమయంలో గట్టిగా బుద్ధి చెప్పాల్సిందే.

## కాణిపాకం వినాయక బ్రహ్మోత్సవాలు

**• వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు**



**కాణిపాకం,ఆగస్ట్12:** కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలకు చురుకుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ అధికారులు అందరు కలసి వినాయక చవితి రోజున మూల విరాట్‌కు నిర్వహించే అభిషేకం, భక్తుకు స్వామి దర్శనం కల్పించడంపై చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ మహాకుంభాభిషేకాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. 27నుంచి ప్రారంభ మయ్యే బ్రహ్మోత్సవాలు 21 రోజుల పాటు కొనసాగనున్నాయి. సామాన్య భక్తులకు పెద్దపీట వేయ నున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. బ్రహ్మోత్సవాల నిర్వహణపై పలు నిర్ణయాలు తీసుకున్నారు. రెండేళ్ల తర్వాత బ్రహ్మోత్స వాలను నిర్వహిస్తున్నందున భక్తుల సంఖ్య పెరగొచ్చని అభిప్రాయపడ్డారు. భక్తులెవరూ ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు పరిసర గ్రామస్తులు సహకరించాలని కోరారు. బ్రహ్మోత్సవాలు, ప్రత్యేక ఉత్సవాలు జరిగే రోజుల పాటు ఆలయంలో ఆర్జిత సేవలను రద్దు చేయనున్నారు. కాణిపాకం విచ్చేసే భక్తులకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులను నడపనుంది. భక్తులకు బస, ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయనున్నారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులందరు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలు విజవంతం చేయాలన్నారు.

## మోడీతో పాక్‌కు తీవ్ర నష్టం

**• భారత్‌పై యుద్ధం మినహా మరోదారి లేదు • పాక్ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ప్రేలాపన**

**లాహోర్,ఆగస్ట్12:** నరేంద్ర మోదీ సారథ్యంలోని భారత ప్రభుత్వ చర్యలు పాక్‌కు చాలా నష్టం కలిగించాయి. ఈ చర్యలకు మనమంతా ఐకమత్యంగా ఎదురొడ్డి నిలవాలని పాకిస్థాన్‌కు చెందిన మాజీమంత్రి బిలావల్ భుట్టో అన్నారు. అధికారంలో లేకపోవడంతో ఖాళీగా ఉన్న ఆయన తన పార్టీని అధికారంలోకి తీసుకునిరావాలంటే భారత్ వ్యతిరేక వైఖరితో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నట్లుగా ఉంది. గతంలో మోడీపైనా విపరీత వ్యాఖ్యలు చేసిన భిలావల్ తాజాగా సింధు జలాల ఒప్పందం నిలుపుదల ఇలాగే కొనసాగితే భారత్‌పై యుద్ధం మినహా పాక్‌కు మరో ప్రత్యామ్నాయం ఉండకపోవచ్చని వార్నింగ్ ఇచ్చారు. పాక్ ప్రజలు యుద్దానికి సమర్థులంటూ రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. 'మేము యుద్ధం ప్రారంభించ లేదు. కానీ, ఆపరేషన్ సిందూర్ లాంటి దాడులు మళ్లీ చేస్తే పాక్‌లోని అన్ని ప్రావిన్స్‌ల (రాష్ట్రాలు) ప్రజలు




మీతో (భారత్) పోరాడేందుకు సిద్ధమే. ఈ యుద్ధంలో భారత్‌కు ఓటమి తప్పదు' అని అన్నారు. పహల్గాం ఉగ్ర దాడి తరువాత భారత్ పాక్‌పై ఆపరేషన్ సిందూర్‌ను ప్రయోగించిన విషయం తెలిసిందే. పాక్‌కు గట్టి బుద్ధి చెప్పేందుకు సింధు నదీ జలాల ఒప్పందం అమలును కూడా నిలిపివేసింది. దీంతో, పాక్‌లో నదీ జలాల కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో తప్పును సరిదిద్దుకోవాల్సిన పాక్ నేతలు తమ దేశ ప్రజల్లో భారత్‌పై అకారణ ద్వేషం రగిలించి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు.ఇప్పటికే పాక్ ఆర్మీ చీఫ్ మునీర్.. అణుబాంబు ప్రయోగిస్తామంటూ ఉన్మాదంతో ఊగిపోయారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు– సగం ప్రపంచం అంతమైపోతుందని హెచ్చరించారు. సింధు జలాలను అడ్డుకునేందుకు భారత్ చేపట్టే నిర్మాణాలను కూడా కూల్చేస్తామని అన్నారు. నిర్మాణాలు పూర్తయ్యే వరకూ వేచి చూసి ఆపై ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. సింధు జలాలు భారతీయ కుటుంబ ఆస్తి కాదని కామెంట్ చేశారు. ఈ నదీ జలాల ఒప్పందం నిలుపుదలతో 250 మిలియన్‌ల మంది పాకిస్థానీలకు ఆహార కొరత ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. మునీర్ వ్యాఖ్యలకు భారత్ గట్టిగా బదులిచ్చింది. ఈ బాధ్యతారహిత వ్యాఖ్యలను ప్రపంచం అర్థం చేసుకుందని కామెంట్ చేసింది. పాక్‌లో అణ్వాయుధాలకు భద్రత లేదని, అక్కడి మిలిటరీ టెర్రరిస్టులతో కుమ్మక్కయ్యిందని ఈ వ్యాఖ్యలు మరోసారి స్పష్టం చేశాయని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.తాజాఆ బిలావల్ భుట్టో వ్యాఖ్యలుకూడా ప్రజలను రెచ్చగొట్టేందుకే అని అర్థం చేసుకోవచ్చు.

## విభజనతో పాటే కాశ్మీర్ చిచ్చు

### నాటి పాలకుల దృష్టి లోపం

### సమర్థ నాయకత్వ లోపంతో సమస్యలు

**న్యూఢిల్లీ,ఆగస్ట్12:** బ్రిటిష్ పాలకలు దేశాన్ని విభజించడమే కాకుండా.. అనేక మెలికలు పెట్టి వెళ్లారు. అలాంటి దాంట్లో కాశ్మీర్ సమస్య ఒకటి. నేటికీ అది రావణకాష్టంగా మారడానికి కారణం వారి కుత్సిత రాజకీయ తంత్రమే. వెళుతూవెళుతూ సంస్థానాలను వారి స్వేఛ్చకు వదిలేసి వెళ్లారు. ఇదే క్రమంలో భారత్ ఆశ్రయం పొంది భారత్‌లో విలీనం కావడానికి కాశ్మీర్ రాజు హరిసింగ్ చేసిన ప్రయత్నాల ను విభజిత పాక్ అడ్డుకుంది. కొంత భాగాన్ని ఆక్రమించడంతో దిక్కులేని స్థితిలో కాశ్మీర్ రాజు భారత్ ఆశ్రయం పొందాడు. అయితే ఆనాటి ప్రధాని నెహ్రూ తాత్సారం, ఉదాసీనత కారణంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య అలాగే ఉండిపోయింది. అలాగే 370 ఆర్టికల్‌తో కొత్త చిచ్చును కూడా నెహ్రూ రాజేశారు. తొలుత కశ్మీర్ రాజు హరిసింగ్ స్వతంత్రంగా ఉంటానని చేసి, పాకిస్థాన్‌తో మమేకం అయ్యేందుకు ప్రయత్నించారు. కానీ వెంటనే తమతో మమేకం కాకపోవడంతో పాకిస్థాన్‌లోని ప్రభుత్వం ఆక్రమిత కశ్మీర్ భాగంలోని గిరిజనులను ఉసిగొలిపితే కశ్మీర్ రాజు హరిసింగ్.. నాటి నెహ్రూ ప్రభుత్వాన్ని శరణు కోరారు. తర్వాత కశ్మీర్ కూడా భారతదేశంలో భూభాగమైనా.. ఆక్రమిత కాశ్మీర్ సమస్యనేటికీ తెగడంలేదు. కాశ్మీర్ రాజు ఒప్పందం మేరకు కాశ్మీర్ యావత్తూ భారత్ భూభాగంగా ఉండాలి. కానీ పాక్ పాలకు తీరు, నాటి భారత్ పాలకుల ముందు చూపు లేకపోవడం కారణంగా నేటికి దానిని రావణ కాష్టంగా మార్చేశాయి. మిలిటెంట్ల చొరబాట్లు, పాక్ సైన్యం అకారణంగా కాల్పులు జరుపడం నిత్యకృత్యంగా మారింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు దారి తీసింది. మత ఘర్షణల నివారణకే దేశ విభజన వందేండ్ల పోరాటం తర్వాత భారత్ 1947లో వలస పాలకుల నుంచి విముక్తి పొందింది. బ్రిటన్ పార్లమెంట్ స్థానంలో భారత స్వాతంత్ర్య చట్టం అమలులోకి వచ్చింది. ఆగస్టు 15వ తేదీ నుంచి బ్రిటీషువారి పాలన ముగుస్తుందని ఆ చట్టం నిర్దేశించింది. అలాగే దేశాన్ని రెండు సార్వభౌమ దేశాలైన ఐక్య భారత్, అధినివేశ పాకిస్థాన్‌గా విభజించాలని సూచించింది. రెండు దేశాలకు కేటాయించాల్సిన ప్రాంతాల పర్యవేక్షణకు బ్రిటీషు వారు సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్‌ను రంగంలోకి దించారు. వృత్తిరీత్యా న్యాయాధికారి రాడ్‌క్లిఫ్‌ను సరిహద్దు కమిషన్‌కు చైర్మన్‌గా నియమించారు. ఒక దేశాన్ని రెండు స్వతంత్ర దేశాలుగా విడగొట్టే గీత గీయడానికి ఈ కమిషన్‌ను నియమించారు. ఢిల్లీ దేశ విభజన అనంతరం దాదాపు 1.5 కోట్ల మంది తమ నివాస ప్రదేశాలను వదిలి రాడ్‌క్లిఫ్ గీతకు అటూ ఇటూ ప్రయాణించారు. వారిలో కొందరు కాలినడకన, మరికొందరు రైళ్లలో, బస్సుల్లో రవాణా వసతి ఏది




దొరికితే దానిలో గీత దాటారు. ఈ సందర్భంగా జరిగిన మతోన్మాద మారణకాండలో దాదాపు పదిలక్షల మంది తమ ప్రాణాలు కోల్పోయారు. లక్షల కుటుంబాలు సర్వస్వం కోల్పోయి వీధిన పడ్డాయి. వేల మంది మహిళలపై లైంగిక దాడులు జరిగాయి. దేశవిభజనతో ఒక ప్రాంతం నుంచి మరోప్రాంతానికి తరలివెళ్తున్న నిరాశ్రయులైన జనంతో ఢిల్లీ గుడారాల నగరంగా మారి పోయింది. ఇండ్లను, పుట్టి పెరిగిన ప్రాంతాలను వదిలి, మతకల్లోలాల్లో సర్వం పోగొట్టుకొని శరణార్థులుగా మారారు. పాకిస్థాన్ నుంచి భారత్‌కు వలస వచ్చిన హిందువులు, సిక్కులదీ ఇదే పరిస్థితి. అదే సమయంలో ఢిల్లీ జనాభాలో.. వలస వచ్చిన ప్రజల సంఖ్య దాదాపు మూడోవంతు వరకు చేరుకున్న దంటే.. ఏ స్థాయిలో వలసలు జరిగాయో ఊహించుకోవచ్చు. నిట్టనిలువునా చీలిన పంజాబ్ లోనూ ఇదే పరిస్థితి. పలు కాలేజీలు వలస ప్రజల శిబిరాలుగా మారిపోయాయి. కనీస సౌకర్యాలు లేక, ఆహారం లేక జనం అలమటించిపోయారు. ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ ఆహారం రోజుకు ఒక చపాతీకి తగ్గించారు. ఆకలితో అల్లాడి వేల మంది మరణించారు. ఇంతటి దారుణం తరవాత కూడా పాక్ భారత్‌తో యుద్ధం చేసి ఓడిపోయింది ఆనాడే ఆక్రమిత కాశ్మీర్ సంగతి తేల్చి వుంటే ఇవాళ ఈ గతి ఉండేది కాదని చరిత్రకారులు అంటారు.

# ఆసియాకప్‌కు సిద్దమవుతున్న బుమ్రా !



ఆసియాకప్ 2025 టోర్నీకి ముందు టీమిండియా అభిమానులకు గుడ్ న్యూస్. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఇంగ్లండ్ పర్యటనలో మూడు మ్యాచ్‌లే ఆడిన టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా.. ఆసియా కప్ 2025 టోర్నీ ఆడనున్నాడు. పనిభారం కారణంగా ఈ టోర్నీకి బుమ్రా దూరంగా ఉంటాడని ప్రచారం జరిగింది. కానీ తాజా సమాచారం ప్రకారం ఆసియాకప్ ఆడేందుకు బుమ్రా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బుమ్రా.. ఆసియా కప్ ఆడితే వెస్టిండీస్‌తో జరిగే రెండు టెస్ట్‌ల సిరీస్‌లో తొలి మ్యాచ్ నుంచి అతనికి విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది.బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ నుంచి భారత క్రికెటర్ల ఫిట్‌నెస్ రిపోర్ట్స్ అందిన తర్వాత అజిత్ అగార్కర్ సారథ్యంలోని భారత సెలెక్షన్ కమిటీ ఆగస్ట్ 19, 20వ తేదీల్లో సమావేశం కానుంది. టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. హెర్నియా సర్జరీ నుంచి కోలుకొని ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టాడు. ఇంగ్లండ్ పర్యటనలో దుమ్మురేపిన శుభ్‌మన్ గిల్ ఆసియా కప్‌తో టీ20 ఫార్మాట్‌లోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. వైస్ కెప్టెన్సీ బాధ్యతలు కూడా స్వీకరించే అవకాశం ఉంది. ఇంగ్లండ్‌తో జరిగిన టీమిండియా ఆఖరి టీ20 సిరీస్‌కు గిల్ దూరంగా ఉన్నాడు. ఆ సిరీస్‌లో అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు.అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యాలతో కూడిన బ్యాటింగ్ లైనప్‌నే ఆసియాకప్‌లో కొనసాగించే అవకాశం ఉంది. కీపర్‌గా బ్యాటర్‌గా సంజూ శాంసన్ సత్తా చాటాడు. అతనికి బ్యాకప్‌గా జితేశ్ శర్మ లేదా ధ్రువ్ జురెల్‌కు అవకాశం లభించనుంది. ఎక్కువ ప్రత్యామ్నాయాలు ఉండటంతో జట్టు ఎంపిక సెలెక్టర్లకు తలనొప్పిగా మారింది.జస్‌ప్రీత్ బుమ్రా రాకతో సిరాజ్‌కు రెస్ట్ ఇవ్వనున్నారు. రెండో పేసర్‌గా అర్ష్‌దీప్ సింగ్ ఆడనుండగా.. మూడో పేసర్‌గా ప్రసిధ్ కృష్ణ, హర్షిత్ రాణాల మధ్య పోటీ నెలకొంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో 25 వికెట్లు తీసిన ప్రసిధ్ కృష్ణవైపు సెలెక్టర్లు మొగ్గు చూపవచ్చు. స్పిన్ ఆల్‌రౌండర్ల కోటాలో అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ ఆడనుండగా.. స్పెషలిస్ట్ స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ ఆడనున్నారు. వన్డేల్లో కీపర్‌గా కొనసాగుతున్న కేఎల్ రాహుల్ రీఎంట్రీ ఇవ్వడం కూడా కష్టమే.జస్‌ప్రీత్ బుమ్రా రాకతో టీమిండియా బౌలింగ్ బలం పెరగనుంది. బుమ్రా వేసే నాలుగు ఓవర్లు జట్టుకు కీలకం కానున్నాయి. పొట్టి ఫార్మాట్‌లో జస్‌ప్రీత్ బుమ్రా చివరిసారిగా టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో బుమ్రా(2/18) తన ప్రదర్శనతో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఐపీఎల్‌లోనూ బుమ్రా మెరుగైన ప్రదర్శనే చేశాడు.

## అత్యుత్తమంగా పర్ఫార్మెన్స్ ఇస్తుంతన్నంత వరకు

# రోహిత్, విరాట్‌లకు ఢోకా లేదు

## టీమ్ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్




టీమ్ఇండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే కెరీర్ ఫ్యూచర్ గురించి కొన్ని రోజులుగా తీవ్ర చర్చ జరుగుతోంది. అయితే ఈ ఇద్దరూ 2027 వరల్డ్‌కప్‌లో ఆడాలనుకుంటున్నప్పటికీ, దీనిపై బీసీసీఐ సుముఖంగా లేదని వార్తలు వస్తున్నాయి. 2025 ఆక్టోబర్‌లో జరగనున్న ఆస్ట్రేలియా సిరీసే ఆఖరిదని ప్రచారం కూడా జరుగుతోంది. అయితే హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తాజా కామెంట్స్ ఆసక్తి రేపుతున్నాయి. రోహిత్, విరాట్ వన్డే ఫ్యూచర్‌పై విలేకరులు అడిగిన ప్రశ్నకు గౌతమ్ గంభీర్ నేరుగా కాకపోయినా, పరోక్షంగా సమాధానమిచ్చాడు. 2027 వన్డే వరల్డ్‌కప్‌కు ఇంకా చాలా సమయం ఉందని, ఈ మెగా టోర్నీకంటే ముందు 2026 టీ20 ప్రపంచకప్ ఉంటుందని చెప్పాడు. ప్రస్తుతం తమ ముందున్న లక్ష్యం కూడా అదేనన్నాడు. అయితే ఫామ్‌లో ఉండి, వీలైనన్ని ఎక్కువ పరుగులు చేసినంత వరకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకు ఎలాంటి ఢోకా ఉండదని తెలుస్తోంది. "వన్డే వరల్డ్ కప్ కంటే ముందు టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఇది చాలా పెద్ద టోర్నమెంట్. కాబట్టి ప్రస్తుతం మా దృష్టి మొత్తం దానిపైనే ఉంది. 2027లో జరగనున్న వన్డే వరల్డ్ కప్‌కు ఇంకా రెండున్నరేళ్ల టైమ్ ఉంది. అయితే అత్యుత్తమంగా పర్ఫార్మెన్స్ ఇస్తుంతన్నంత వరకు వయసు అనేది ఓ సంఖ్య మాత్రమే అని నేను ఎప్పుడూ చెబుతుంటా" అని గంభీర్ అన్నాడు. కాగా, ఈ ఏడాది ముగిసేలోపు టీమ్ఇండియా ఆరు వన్డే మ్యాచ్‌లు ఆడనుంది. అక్టోబర్‌లో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత నవంబర్‌లో సౌతాఫ్రికాతోనూ మూడు వన్డేల సిరీస్‌లో పాల్గొననుంది. ఇలా టీమ్ఇండియాకు 2025లో మొత్తం ఆరు వన్డే మ్యాచ్‌లు ఉన్నాయి. ఈ సిరీస్‌ల్లో రోహిత్, విరాట్ దాదాపు బరిలోకి దిగడం ఖాయమే. అయితే ఈ సిరీస్‌ల్లో ప్రదర్శన ఆధారంగానే రోహిత్, విరాట్ ఫ్యూచర్ ఆధారపడి ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు.

# త్వరలో సల్మాన్ కొత్త ఐపీఎల్ టీమ్




క్రికెట్, బాలీవుడ్ మధ్య చాలా కాలం నుంచి మంచి అనుబంధం ఉంది. ఐపీఎల్ దీనిని మరింత బలోపేతం చేసింది. బాలీవుడ్ స్టార్స్ అయిన షారుఖ్ ఖాన్, ప్రీతి జింటా చాలా కాలం నుంచి ఐపీఎల్ ఫ్రాంచైజీలైన కేకేఆర్, పంజాబ్ కింగ్స్‌కు యజమానులుగా ఉన్నారు. ఒకానొక సమయంలో శిల్పా శెట్టి కూడా రాజస్థాన్ రాయల్స్ జట్టుకు భాగస్వామిగా ఉన్నారు. అయితే, ఇటీవల సల్మాన్ ఖాన్‌ను కూడా ఐపీఎల్‌లో టీమ్ ఎందుకు కొనకూడదు అని అడిగితే, ఆయన ఇచ్చిన సమాధానం ఆశ్చర్యపరిచింది. ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో సల్మాన్ ఖాన్‌ను మీరు ఎప్పుడైనా ఐపీఎల్‌లో టీమ్ కొనాలనుకుంటున్నారా అని అడిగారు. దీనికి సల్మాన్ స్పందిస్తూ.. ఐపీఎల్‌కు ఇప్పుడు మేము చాలా ముసలివాళ్లం అయ్యామని నవ్వుతూ సమాధానం చెప్పారు. కాగా, ఈ సంవత్సరం సల్మాన్ ఖాన్ ఐఎస్‌పీఎల్ (ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్) లో ఢిల్లీ ఫ్రాంచైజీకి యజమానిగా మారారు. ఐపీఎల్ మొదటి సీజన్ అయిన 2008లోనే తాను ఒక జట్టుకు యజమానిగా మారే అవకాశం వచ్చిందని సల్మాన్ ఖాన్ వెల్లడించారు. కానీ, ఆ ఆఫర్‌ను తిరస్కరించినట్లు తెలిపారు. ఆ సమయంలోనే నాకు ఐపీఎల్ ఆఫర్ వచ్చింది. కానీ నేను తీసుకోలేదు. దీని గురించి నేను ఇప్పుడు బాధపడటం లేదు, సంతోషంగా ఉన్నానని సల్మాన్ ఖాన్ అన్నారు. షారుఖ్ ఖాన్ కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఫ్రాంచైజీలో 55 శాతం వాటాలు కలిగి ఉన్నారు. మిగిలిన 45 శాతం వాటాలు జూహీ చావ్లా భర్త జై మెహతాకు చెందిన మెహతా గ్రూప్ వద్ద ఉన్నాయి. ప్రీతి జింటా 2008 నుంచి పంజాబ్ కింగ్స్ జట్టుకు భాగస్వామిగా ఉన్నారు. ఆమెకు ఆ జట్టులో 23 శాతం వాటాలు ఉన్నాయి. శిల్పా శెట్టి, ఆమె భర్త రాజ్ కుంద్రా 2009లో రాజస్థాన్ రాయల్స్‌లో 11.9 శాతం వాటాలు కొనుగోలు చేశారు. ఈ వాటాలు 2015 వరకు వారి దగ్గరే ఉన్నాయి. అక్షయ్ కుమార్ ఏ జట్టుకు యజమాని కానప్పటికీ, చాలా ఏళ్ల క్రితం ఢిల్లీ డేర్‌డెవిల్స్‌తో (ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్) మూడు సంవత్సరాల ఒప్పందం కుదుర్చుకున్నారు. నష్టాలను తగ్గించుకోవడానికి ఢిల్లీ ఈ ఒప్పందం చేసుకుంది.




# ఈ ఏడాది టీమిండియా పూర్తి షెడ్యూల్ విడుదల

ఆసియా కప్ కోసం క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈసారి ఆసియా కప్ యూఏఈలో సెప్టెంబర్ 9 నుండి 28 వరకు జరగనుంది. భారత క్రికెట్ జట్టు గ్రూప్ Aలో పాకిస్తాన్‌తో తలపడనుంది. ఇదే గ్రూపులో ఒమన్, యూఏఈ కూడా ఉన్నాయి. అంటే, సూపర్ 4కి భారత్, పాక్ అర్హత సాధించే బలమైన జట్లుగా ఉన్నాయి. ఒకవేళ సూపర్ 4కు చేరినా, మరోసారి భారత్, పాక్ మధ్య మ్యాచ్ జరగనుంది. మరోవైపు సెప్టెంబర్‌లోనే మహిళల ప్రపంచ కప్ కూడా ప్రారంభం కానుంది. ఈ సంవత్సరం టీమ్ ఇండియా పూర్తి షెడ్యూల్, మ్యాచ్‌ల వివరాలు ఇక్కడ అందిస్తున్నాం. ఆసియా కప్‌లో మొత్తం 8 జట్లు ఆడుతున్నాయి, వీటిని నాలుగు జట్ల చొప్పున 2 గ్రూపులుగా విభజించారు. ప్రతి జట్టు తమ గ్రూప్‌లోని 3 జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడాల్సి వస్తుంది. గ్రూప్ నుంచి రెండు జట్లు సూపర్ 4కు అర్హత సాధిస్తాయి. సూపర్ 4లో ప్రతి జట్టు ఇతర 3 జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. ఒకవేళ భారత్, పాక్ సూపర్ 4కి చేరుకుంటే.. మరోసారి దాయాదులు తలపడతాయి. ఆసియా కప్‌లో ఇండియా మొత్తం 6 మ్యాచ్‌లు ఆడుతుంది. ఫైనల్‌కు చేరుకుంటే, కనుక మొత్తం 7 మ్యాచ్‌లు అవుతాయి. సెప్టెంబర్ 14న భారత్, పాక్ మధ్య ఒక మ్యాచ్ ఖచ్చితంగా ఉంది. గ్రూప్ %ూ% నుంచి భారత్, పాకిస్తాన్ సూపర్ 4కి వెళ్లే అవకాశం ఉంది, ఆ మ్యాచ్ తేదీ గ్రూప్ దశ ముగిసిన తర్వాత నిర్ణయిస్తారు. ఒకవేళ భారత్, పాకిస్తాన్ జట్లు ఫైనల్‌కు చేరుకుంటే, ఆసియా కప్‌లో భారత్, పాక్ మధ్య మొత్తం 3 మ్యాచ్‌లు జరుగుతాయి. 28వ తేదీన ఆసియా కప్ ముగిసిన తర్వాత, టీమ్ ఇండియా వెస్టిండీస్‌తో 2 టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుంది. దీని తరువాత, ఆస్ట్రేలియా పర్యటనలో 3 వన్డేలు మరియు 5 టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడబడుతుంది. ఇక్కడ విరాట్ కోహ్లీ మరియు రోహిత్ శర్మ తిరిగి వస్తున్నారు, వీరు ఇప్పుడు %ాణ×% ఫార్మాట్‌లో మాత్రమే ఆడుతున్నారు. దీని తరువాత భారత్-దక్షిణాఫ్రికా టెస్ట్, వన్డే మరియు టీ20 సిరీస్ ఉంటుంది. భారత మహిళల జట్టు సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియాతో 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత ఇంగ్లాండ్, న్యూజిలాండ్‌తో 2 వార్మప్ మ్యాచ్‌లు ఆడనుంది. భారతదేశంలో జరగనున్న ప్రపంచ కప్‌లో టీమిండియా తొలి మ్యాచ్ సెప్టెంబర్ 30న శ్రీలంకతో ఉంది.

# ఆసీస్‌పై సౌతాఫ్రికా ఘన విజయం!



ఆస్ట్రేలియా పర్యటనలో ఎట్టకేలకు సౌతాఫ్రికా తొలి విజయాన్నందుకుంది. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో ఓడిన సఫారీ టీమ్.. ఆ పరాజయం నుంచి త్వరగానే తేరుకుంది. మంగళవారం ఆతిథ్య ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20లో 53 పరుగుల తేడాతో గెలుపొందింది. జూనియర్ ఏబీడీ, డెవాల్డ్ బ్రెవిస్ విధ్వంసకర శతకంతో సౌతాఫ్రికా విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ గెలుపుతో మూడు టీ20ల సిరీస్ 1-1తో సమంగా నిలిచింది. సిరీస్ డిసైడర్ అయిన మూడో టీ20 శనివారం జరగనుంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 218 పరుగుల భారీ స్కోర్ చేసింది. డెవాల్డ్ బ్రెవిస్ (56 బంతుల్లో 12 ఫోర్లు, 8 సిక్సర్లతో 125 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగాడు. అతనికి తోడుగా ట్రిస్టన్ స్టబ్స్(22 బంతుల్లో 3 ఫోర్లతో 31) రాణించాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో గ్లేన్ మ్యాక్స్‌వెల్(2/44), బెన్ ద్వార్షుయిస్(2/24) రెండేసి వికెట్లు తీయగా.. జోష్ హాజెల్ వుడ్, ఆడమ్ జంపా చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం ఆస్ట్రేలియా 17.4 ఓవర్లలో 165 పరుగులకే కుప్పకూలి ఓటమిపాలైంది. మరోసారి టీమ్ డెవిడ్(24 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 50) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. కెప్టెన్ మిచెల్ మార్ష్(13 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 22), అలెక్స్ క్యారీ(18 బంతుల్లో 3 ఫోర్లతో 26) చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. సౌతాఫ్రికా బౌలర్లలో క్వెనా మఫకా(3/57), కోర్బిన్ బోచ్(3/20) మూడేసి వికెట్లు తీయగా.. మార్క్‌రమ్, పీటర్ రబడా తలో వికెట్ తీసారు.

# నెంబర్ 3లో అభిమన్యు ఈశ్వరన్‌ను ఆడించాలి

**• టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ**

ఇంగ్లండ్ పర్యటనను టీమిండియా విజయంతో ముగించింది. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో అసాధారణ ప్రదర్శన కనబర్చిన టీమిండియా 2-2తో సిరీస్‌ను సమం చేసుకుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, అశ్విన్ రిటైర్మెంట్ అనంతరం బరిలోకి దిగిన తొలి సిరీస్‌లోనే టీమిండియా అద్వితీయమైన ప్రదర్శన చేసింది. నయా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన శకాన్ని ఘనంగా ప్రారంభించాడు. ఈ సిరీస్‌లో టీమిండియా అన్ని విభాగాల్లో రాణించింది. కానీ నెంబర్ 3 స్థానం నుంచి మాత్రం ఆశించిన పరుగులు రాలేదు. ఈ స్థానంలో ఆడించిన కరుణ్ నాయర్, సాయి సుదర్శన్‌లు ఒక్కో హాఫ్ సెంచరీ మాత్రమే నమోదు చేశారు. దాంతో శ్రేయస్ అయ్యర్‌ను ఈ స్థానంలో ఆడించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. కానీ టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ మాత్రం అభిమన్యు ఈశ్వరన్‌ను ఈ స్థానంలో ఆడించాలని సూచించాడు. ఇంగ్లండ్ పర్యటనలో అతనికి ఒక్క మ్యాచ్‌లో అవకాశం దక్కలేదు. అంతకుముందు ఆస్ట్రేలియాతో జరిగిన ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కూడా అతను బెంచ్‌కే పరిమితమయ్యాడు. దాంతో అతను ఇప్పటి వరకు



అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేయలేదు. ఈ క్రమంలోనే మూడో స్థానంలో అభిమన్యు ఈశ్వరన్‌కు ఒక అవకాశం ఇవ్వాలని గంగూలీ సూచించాడు. ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియాకు లోటుగా కనిపించిన స్థానం ఇది మాత్రమేనని చెప్పాడు. 'అభిమన్యు ఈశ్వరన్‌కు ఇంకా చాలా వయసు ఉంది. అతనికి అవకాశం వస్తుందని నేను నమ్ముతున్నాను. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా పరుగులు రాబట్టారు. కానీ నెంబర్ 3 బ్యాటర్ మాత్రం రాణించలేకపోయాడు. ఇంగ్లండ్ పర్యటనలో ఇదే లోటుగా కనిపించింది. బహుషా ఈ స్థానంలో అభిమన్యు ఈశ్వరన్‌ను ప్రయత్నించవచ్చు.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.తన కొడుకు అరంగేట్రంపై గంభీర్ హామీ ఇచ్చాడని అభిమన్యు ఈశ్వరన్ తండ్రి రంగనాథన్ ఈశ్వరన్ తెలిపాడు. 'నా కుమారుడితో గంభీర్ మాట్లాడాడు. సరైన దారిలో ఉన్నావని, తప్పకుండా ఆదే అవకాశం వస్తుందని భరోసా ఇచ్చాడు. కేవలం ఒకటి, రెండు మ్యాచ్‌లకే బయటకు పంపించే వ్యక్తిని కాదని గంభీర్ మా అబ్బాయికి చెప్పాడు. గంభీర్ చెప్పిన విషయాలను అభిమన్యు నాతో చెప్పాడు. భవిష్యత్తులో టీమిండియాకు మరింత కాలం ఆడేలా కోచింగ్ విభాగం అండగా నిలుస్తుందని ఆ మాటలను బట్టి అర్థమైంది. గత నాలుగేళ్లుగా నా కుమారుడు అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు.'అని రంగనాథన్ తెలిపారు.

# కెప్టెన్ అంటే శుభ్‌మన్‌లా ఉండాలి

**• గిల్‌పై సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు**

టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు కురిపించాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ క్రికెట్ టోర్నీ దులీప్ ట్రోఫీలో శుభ్‌మన్ గిల్ పాల్గొననుండటం గొప్ప విషయమని కొనియాడాడు. ఇది భారత క్రికెట్‌కు శుభపరిణామమని చెప్పిన లిటిల్ మాస్టర్.. యువ క్రికెటర్లకు మంచి సంకేతాలను ఇస్తుందని పేర్కొన్నాడు. కెప్టెన్ అంటే ఇలా ఉండాలని శుభ్‌మన్ గిల్ చాటి చెప్పాడని మెచ్చుకున్నాడు.అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు లేనప్పుడు భారత ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడాటాన్ని బీసీసీఐ తప్పనిసరి చేసిన విషయం తెలిసిందే. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా చేతిలో టీమిండియా 3-1 తేడాతో ఓడిన తర్వాత బీసీసీఐ ఈ నిబంధనను తీసుకొచ్చింది. దాంతోనే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ దాదాపు దశాబ్దం తర్వాత రంజీట్రోఫీ ఆడారు. శుభ్‌మన్ గిల్ కూడా దులీప్ ట్రోఫీలో బరిలోకి దిగేందుకు సిద్దమయ్యాడు. అతను నార్త్ జోన్ జట్టును నడిపించనున్నాడు.తాజాగా ఈ విషయంపై స్పందించిన గవాస్కర్.. గిల్ నిర్ణయాన్ని ప్రశంసించాడు. 'దులీప్ ట్రోఫీలో శుభ్‌మన్ గిల్ పాల్గొననుండటం మంచి నిర్ణయం. బంగ్లాదేశ్ పర్యటన మరుసటి ఏడాదికి వాయిదా పడింది. అలాగే శ్రీలంకతో కూడా ఎలాంటి సిరీస్ లేదు. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ.. దేశవాళీ క్రికెట్‌కు ప్రాధాన్యమిచ్చింది. దాంతో టీమిండియా టాప్ ఆటగాళ్లంతా దులీప్ ట్రోఫీ ఆడనున్నారు. శుభ్‌మన్ గిల్ నార్త్ జోన్‌కు సారథ్యం వహించనున్నాడు. ఈ టోర్నీకి అందుబాటులో ఉండి, ఇతర ఆటగాళ్లకు శుభ్‌మన్ గిల్ ఆదర్శంగా నిలుస్తున్నాడు. అయితే ఇంగ్లండ్ సిరీస్‌లో పాల్గొన్న టీమిండియా ఫాస్ట్ బౌలర్లు దులీప్ ట్రోఫీకి దూరంగా ఉండటం మంచి నిర్ణయమే.'అని సునీల్ గవాస్కర్ చెప్పుకొచ్చాడు.





# కేరళ కుట్టిగా జాన్వీ పరమ్ సుందరి

సిద్ధార్థ్ మల్హోత్రా , జాన్వీ కపూర్ జంటగా తెరకెక్కిన సినిమా 'పరమ్ సుందరి' తుషార్ జలోటా దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఇందులో.. సౌత్ ఇండియన్ టాప్ హీరోలు రజనీకాంత్, మోహన్‌లాల్, అల్లు అర్జున్‌లాంటి వారిని ఇమిటేట్ చేసి జాన్వీ అలరించారు. కేరళ అమ్మాయిగా జాన్వీ, ఢిల్లీ అబ్బాయిగా సిద్ధార్థ్ సందడి చేశారు.


# విదేశాల్లో స్పిరిట్ తొలి షెడ్యూల్

కథానాయకుడు ప్రభాస్.. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కలయికలో 'స్పిరిట్' పేరుతో బహుభాషా చిత్రం రూపొందనున్న సంగతి తెలిసిందే. ప్రణయ్ రెడ్డి వంగా, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. త్రిప్తి దిమ్రి కథానాయిక. ఈ సినిమా సెప్టెంబరు నెలాఖరున పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుంది. అయితే తొలి షెడ్యూల్ మాత్రం విదేశాల్లో మొదలు కానుందని సమాచారం. దీనికోసం సందీప్ ఇప్పటికే మెక్సికో, ఇండోనేషియా, మలేషియా, బ్యాంకాక్ తదితర దేశాల్లో లొకేషన్లు రెక్కీ చేసి పెట్టుకున్నారు. సినిమాలోని కీలక షెడ్యూల్స్‌ను అక్కడే ప్లాన్ చేస్తున్నట్లు– తెలిసింది. ప్రభాస్ నవంబరు నాటికి సెట్లోకి అడుగు పెట్టే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఆయన ఈ భారీ యాక్షన్ ఎంటర్–టైనర్‌లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. సంగీత దర్శకుడు హర్ష వర్ధన్ రామేశ్వర్ ఈ చిత్ర పాటల్ని ఇప్పటికే సిద్ధం చేసినట్లు– తెలిసింది.




# సతీలీలావతి చిత్రం పెళ్లిపాట విడుదల

లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సతీ లీలావతి'కి తాతినేని సత్య దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సినిమా నుంచి పెళ్లిపాటను టీమ్ విడుదల చేసింది. 'ఓరి పిల్లా..చిత్తూరు పిల్లా..' అంటూ సాగే ఈ పాటకు వనమాలి లిరిక్స్ అందించగా.. నూతన్ మోహన్, కృష్ణ తేజస్వీ ఆలపించారు. మిక్కీ జే మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.



# రావు బహద్దూర్‌గా సత్యదేవ్

'కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో స్టార్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు వెంకటేశ్ మహా చాలా రోజుల తర్వాత తన కొత్త సినిమాను ప్రారంభించాడు. వెంకటేశ్ మహా దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం రావుబహదూర్. ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతున్నాడు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ –టైటిల్‌తో పాటు– ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఇందులో సత్యదేవ్ రావు బహదుర్ అనే జమీందార్ పాత్రలో కనిపించబోతున్నట్లు– తెలుస్తుంది. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్–టైనమెంట్స్ బ్యానర్లపై అనురాగ్ రెడ్డి, చింత గోపాలకృష్ణ రెడ్డి, శరత్ చంద్ర నిర్మించబోతున్నారు. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. సత్యదేవ్ వృద్ధుడి పాత్రలో ఉండగా.. అతడి చూట్టు– చిన్నపిల్లలు ఉండడం చూడవచ్చు. ఈ సినిమాను వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు– చిత్రబృందం ప్రకటించింది.





# అనుపమ హాట్ కామెంట్స్.. టార్గెట్ ఎవరు..?



అందాల భామ అనుపమ పరమేశ్వరన్ స్టార్ హీరోయిన్ మెటీరియల్ అయినా కూడా ఎందుకో ఇంకా వెనకపడే ఉంది. బహుశా ఆమె వ్యక్తపరిచే అభిప్రాయాల వల్ల ఆమెకు అవకాశాలు రావట్లేదా అన్న డౌట్ వస్తుంది. ఎందుకంటే లేటెస్ట్ గా పరదా సినిమా ప్రమోషనల్ ఇంటర్వ్యూ లో అనుపమ సినిమాకు తాను 7 గంటలకు వస్తే రెండున్నర గంటల తర్వాత అంటే 9:30 గంటలకు షాట్ రెడీ అంటారు. అలా రెండున్నర గంటల టైం ఎందుకు వేస్ట్ అని తను అడిగితే మాత్రం ఈ అమ్మాయికి యాటిట్యూడ్ ఎక్కువ అనేస్తారు. హీరోయిన్ కాకుండా వేరే వాళ్లు చేస్తే.. నేను కూడా సినిమా గురించే ఆలోచిస్తాను కదా.. ఈ రెండున్నర గంటల టైం లో సినిమాకు సంబందించిన థింగ్స్ ఎన్నో చేయొచ్చు. కో యాక్టర్ కోసం అన్ని గంటల టైం ఎందుకు వెయిట్ చేయాలి. ఇదే హీరోయిన్ కాకుండా వేరే వాళ్లు చేస్తే ఇలానే రియాక్ట్ అవుతారా వాళ్ల వెనకాలే కదా మాట్లాడేది. మరి హీరోయిన్స్ తో ఎందుకు వెంటనే ఆన్సర్ ఇస్తారంటూ అంటుంది అనుపమ పరమేశ్వరన్. తాను చేసిన కొన్ని సినిమాల షూటింగ్స్ లో తన అనుభవాలను చెబుతూ ఇలా రెండున్నర గంటలు హీరోయిన్ సెట్ లో వెయిట్ చేయాలంటూ చెప్పుకొచ్చింది. అనుపమ పరమేశ్వరన్ ఇలా అడగడంలో తప్పులేదు కానీ సినిమా అంతే సమిష్టి కృషి. ఒకరిద్దరు కాస్త టైం అడ్జెస్ట్ చేసుకోక తప్పదు. ప్రతిసారి అలా జరిగితే కష్టమే కానీ ఏదో ఒకరోజు అలా రెండు మూడు గంటలు అనుకోకుండా వెయిట్ చేయాల్సి రావడం సినిమా షూటింగ్స్ లో కామనే. అనుపమ చెప్పిన ఈ పాయింట్ బహుశా అందరి హీరోయిన్స్ సపోర్ట్ చేసే ఛాన్స్ ఉంటుంది. కానీ ఎవరు కావాలని హీరోయిన్ ని ఇబ్బంది పెట్టాలని ఉండదు. ఐతే ఎవరైతే అలా చేస్తున్నారో వాళ్ల గురించి కచ్చితంగా హీరోయిన్స్ ఇలా ఇన్ డైరెక్ట్ గా కాకుండా డైరెక్ట్ ఎటాక్ కి సిద్ధమయ్యే రోజు కూడా వస్తుంది. ప్రవీణ్ కంద్రేగుల డైరెక్షన్ లో.. ఇక అనుపమ పరమేశ్వరన్ సినిమాల విషయానికి వస్తే ప్రెజంట్ పరదాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది అనుపమ. ఈ సినిమా మీద అమ్మడు చాలా హోప్స్ పెట్టుకుంది. ప్రవీణ్ కంద్రేగుల డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాలో సంగీత, దర్శన రాజేంద్రన్ కూడా ఇంపార్టెంట్ రోల్స్ లో నటించారు. అనుపమ లీడ్ రోల్ లో నటించిన సినిమా అవ్వడం వల్ల ఈ సినిమా బాధ్యత అంతా తన మీద వేసుకుంది అమ్మడు. సినిమాకు ఇప్పటికే ప్రమోషన్స్ మొదలు పెట్టగా ఆగష్టు 22న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుంది.

# సింగపూర్‌లో రజనీ మేనియా

## కూలీ సినిమా కోసం సెలవు ప్రకటించిన ఓ సంస్థ




తలైవర్ సూపర్ స్టార్ రజనీకాంత్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అతడి సినిమా వస్తుందంటే చాలు వరల్డ్ వైడ్‌గా ఉన్న అతడి అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తుంటారు. అయితే ఆయన నటించిన తాజా చిత్రం 'కూలీ' విడుదల సందర్భంగా సింగపూర్‌లోని ఓ కంపెనీ తమ ఉద్యోగులకు పెయిడ్ హాలిడే ప్రకటించడం ప్రస్తుతం వైరల్‌గా మారింది. కూలీ సినిమా ఆగష్టు 14న విడుదలవుతున్న సందర్భంగా.. సింగపూర్‌లోని ఫార్మర్స్ కన్‌స్ట్రక్షన్స్ పీటీఈ లిమిటెడ్ అనే సంస్థ తమ తమిళ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా సెలవు మంజూరు చేసింది. అంతేగాకుండా.. సినిమా మొదటి రోజు ఫస్ట్ షో టికెట్లతో పాటు–, ఆహారం, పానీయాల ఖర్చుల కోసం 30 సింగపూర్ డాలర్లను కూడా అందిస్తామని ప్రకటించింది. ఉద్యోగుల సంక్షేమం, ఒత్తిడి నిర్వహణలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు– ఆ సంస్థ వెల్లడించింది. ఈ ప్రకటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, భారతదేశంలోని రజినీ అభిమానులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇందులో నాగార్జున, ఆమిర్ ఖాన్, ఉపేంద్ర వంటి దిగ్గజ నటు–లు కీలక పాత్రలు పోషిస్తుండటంతో సినిమాపై హైప్ మరింత పెరిగింది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656